Regd. No. H. 18.

ప్రతి 30 పైసలు

శుక్రవారం 4-2 72

నిలోఫర్ యాత్ర
భారత్ ట్రావెల్స్‌వారిచే మార్చి మొదటివారంలో రెండవసారిగా వెల్లూరునుండి బయలుదేరును.
రాను పోను - స్టీమరు - బ్రాన్‌పోర్టు సైట్ సీయింగ్ రూ. 350 లు.
శ్రీకృష్ణా ఫ్యాన్సీ అండ్ బుక్ సెంటరు
10/563 ట్రంకురోడ్డు – నెల్లూరు

సంజీవని

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 5

'నిర్మల'
డిలక్సు వక్కపొడి
పెండ్లింట్లకు ప్రత్యేకము
ట్రంకురోడ్డు - నెల్లూరు.
టెలిఫోన్: 795, 796.

అనుకున్నట్లేఅయింది- తారుమారుగావుంది!

(మా రాజకీయ పరిశీలకుడు)

- సంజీవరెడ్డి, కొండయ్య, పాపిరెడ్డి వగైరాలకు నిరాకరింపబడింది
- ఆర్. డి. ఆర్. అదృష్టం పండింది!
- సర్వేపల్లిలో మార్పువచ్చింది!
- కావలి సుబ్బులునాయుడుది!
- ఊరుపేరులేని శ్రీహరినాయుడు, శారదాంబలకు సులభంగా లభించింది!
- ఎల్. వి. కృష్ణారెడ్డికి టికెట్టుతోపాటు యిక్కట్టుకూడావచ్చింది!
- ఎవరికివారే, యమునాతీరే!

అనుకున్నట్లే అయింది; కొత్తగా ఏమీ జరగలేదు. పెద్ద ప్రాణాలకే మువ్వ వచ్చింది. జిల్లా రాజకీయాల్లో ముఖ్యులనుకున్న వాళ్ళకే మొండిచెయ్యి చూపబడింది.





జాతకంలో ఏదో సామ్యతవుంది!

వేమా రెడ్డి వెంకురెడ్డిగారికివస్తుందని అయనకేమైనా ఆశ వుట్టించిందేమోకాని, ఇతరులెవ్వరికీ నమ్మకంలేదు. దమయంతి, వేమారెడ్డి రామచంద్రారెడ్డిగారలకు రాకతప్పదను కున్నారు; వారికి ఎగిరిపోయింది. ఇక మొదటివరుస నాయకులైన సంజీవరెడ్డి, ఆ. సి. కొండయ్య, పాపిరెడ్డి గారలకు కూడా నున్న చుట్టబడింది. తలకాయలు తీసేసి, తరకలు వంచినట్లయింది. అందువల్లే ఈ సెలక్షన్లు ప్రజల్లో సంక్షోభాన్ని కల్గించాయి.

ఏమి సెలక్షన్లో, ఏమి ఎక్షన్లో! ఒక సూత్రంలేదు, ఒక సిద్ధాంతంలేదు, ఒగడారిలేదు. యువకులు అన్నారు; ఇచ్చినవారిలో ఎక్కువమంది యాభైదాటినవారే; ఇంకా చెప్పాలంటే షష్టిపూర్తులు చేసుకున్నవారు కూడా వున్నారు. వెనుకబడిన జనాభా అన్నారు; మూడుహరిజనస్థానాలు పోను, మిగిలిన ఎనిమిదిలో ఏడ్గురు అగ్రవర్ణాలవారే. సోషలిస్టు భావాలుగలవారు అన్నారు; మాటలలో అయితే అందరూ ఆ తెగకే చెందుకారుకాని; వాస్తవంలో ఒక్కరే స్థిరులేనివారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించినవారికి, పాత కాంగ్రెస్‌వాళ్ళకి చోటులేదన్నారు; కాని అ చరిత్ర లేనివారు ఒక్కరూ కనపడరు– కొత్తామి శారదాంబ, అమాయకుడు చెంచు రామయ్యతప్ప. అందువల్లే ఈ సెలక్షన్లకు ఒకరూపం ఇవ్వలేక పోతున్నాము. ఒక దిగ్భ్రమన్నట్లు 'అపస్మారకంగా' వున్నా యనడం సముచితంగా వుంటుంది.

సంజీవరెడ్డి – కొండయ్యగార్ల జన్మ నక్షత్రం ఏమిటో మాకు తెలియదుకాని, రెంటికీ ఏదో సామ్యత వుండితీరాలి. లేకుంటే కొండయ్య ఓడితే ప్రక్కనే సంజీవరెడ్డి ఓడిపోవడం; కొండయ్యకు సీటును పోగొట్టుకోకుండ, తాను వదలుకొని, వెంకటరెడ్డిగారికి నెల్లూరు ధృవీకరించుకోవడమనేది రాజసిద్ధితతో కూడిన పనే. ఉన్నతస్థితికి వచ్చిన సమయంలో సంజీవరెడ్డి అసలు రంగంనుండి నిష్క్రమించవలసిరావడమనేది విచారకరం.

కొండయ్యదీ విషాదకరమే. కొండయ్య టిక్కెట్ రాకుంటే, సంజీవరెడ్డికి రాక పోవడమేమిటి? వుంటే ఇద్దరూ వుండాలి, లేకుంటే ఇద్దరూ లేకుండా పోవాలి అనేది విధివ్రాతా? ఒక వర్గం విషాదంగా, ఇంకో వర్గానికి సంతోషంగా లేకుండా వుండడానికా? ఏమైతేనేమి జిల్లా రాజకీయాల్లో వండవడిన ఈ ఇద్దరూ జిల్లాకి పంచబడడం ఏ నూతాన్ని బట్టి చూచినా సమర్థనీయంకాదు. అస్వతంత్రతతో, అనామకులతో అట్టాంటోవాను కోవడంతప్ప, ఇటువంటివారికివ్వక పోవడంలో అర్థంలేదు.

సంజీవరెడ్డి ఇక్కడకూడా కాల దూరదృష్టితో, మెలకువగా వ్యవహరించాడు. పక్షపాత, మాఫీమంత్రుల విషయం ప్రధాని నిర్ణయానికి వదలివేయబడింది. ఆ అమ్మ ఏమి చేస్తుందో ఎవ్వరికీ తెలియదు. అనుమానమైన ఆ నిర్ణయంకోసంగా, నెల్లూరు జిల్లా రాజకీయంగా అలోడించగల కాంగ్రెస్ వాదులెందరున్నారు? ఆయన వలె రాజకీయ పరిజ్ఞానం గలవారెందరున్నారు? ఇటువంటి వారిని శాసనసభకు తెచ్చుకోలేనిసంస్థను రాజకీయంగా బ్రతుకే ముంటుంది?



గూడూరు అభ్యర్థిని
శ్రీమతి శారదాంబ

ఈ సెలక్షన్ ఫలితాన్ని గూర్చి యివ్వడేవిమి చెప్పలేము. వేచి

—కొరవ 7 వ పేజీలో

త్వరలో ప్రారంభం
కామధేను సిల్క్స్
(రాయవరపు శంకరయ్యగారి సంస్థ)
క్రొత్త టెక్స్‌టైల్ షో రూం
చిన్నబజారు - నెల్లూరు.

నెల్లూరు శ్రీ వెంకటేశ్వరలో



5-2-72
శనివారం
ఉదయం ఆటతో

అన్ని కేంద్రములలో దిగ్విజయముగా ప్రదర్శింపబడిన చిత్రం. మరలా, మరలా వినవలయునని ఆశపడే పాటలు.

తదుపరిచిత్రం: "నవకేతన్ ఇంటర్నేషనల్" వారి దేవానంద్, ముంతాజ్ నటించిన

హరేరామా, హరేకృష్ణ

సంగీతం: R. D. బర్మన్.

The Co-op. Central Bank Ltd., Nellore

వేలము ప్రకటన

E. P. No: 70/71-72

అందుమూ మీగా యావన్మందికి తెలియజేయుట యేమనగా నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువారి కావలిబ్రాంచిలో వ్యవహారము నడపు బ్యాంకు ధనమును దుర్వినియోగము చేసిన కారణమున వారిపై బ్యాంకువారు పొందియుండు డిక్రీమొత్తమును రాబట్టుటకుగాను యీక్రిందివారి స్థిరాస్తులు నెల్లూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సేల్ ఆఫీసరుగారిచే బహిరంగముగా యీ క్రింద వివరించబడిన తేదులలో వేలము వేయబడును. వేలంలో పాడబడినవారు పాట్లానవచ్చును. వేలంపాటదారు పాటలో కొట్టివేయబడిన (Knocked down) మొత్తములో రూ 100 కి 15/- ఆదినమేచెల్లింది రశీదుపొందవలెను. మిగత మొత్తమును న్యూస్టాంపునూ 15 దినములలోగా చెల్లించవలెను. పాటకు సంబంధించి షరతులు సేల్ ఆఫీసరుగారిని వేలంతేదినాడు అడిగి తెలుసుకొనవచ్చును.

1. పాటిదారుపేరు: ఎ. వెంకటసుబ్బయ్య. స్థిరాస్తి వివరం: కావలితాలూకా ముసునూరుగ్రామంలోయుండు స్థిరాస్తి (మాగాణి)

P. No.	S. No.	Extent
159	753/A2	0.573 హె.లో. 0.403 హె.

[తూ] డొంక; [ద] గోట్టిపాటి రామస్వామినాయుడుగారి పొలం

837	755/D	0.168 హె.

8-2-72 తేదిన కావలి తా॥ ముసునూరు గ్రామంలో గ్రామపంచాయతిబోర్డు ఆఫీసువద్ద ఉదయం 11 గంటలకు వేలం కాబడును.

2. పాటిదారుపేరు: ఎ. వెంకటసుబ్బయ్య. స్థిరాస్తి వివరం: కావలితాలూకా ముసునూరు గ్రామములోయుండు స్థిరాస్తి.

P. No.	S. No.	Extent
151	72/1-3C	0.474 హె. లో 0.069 హె. [తూ] పులకకాల్వ. [ద] కాల్వ.
151	72/1-3G	0.081 హె.
	72/1-3D	0.020 హె.
	72/1-3F	0.077 హె. మరియు

కావలితాలూకా కావలిబ్రాంచిలో పాటిదారుకుగల యిండ్ల వివరములు:

8వ వార్డు. డోరునెం. 8-29-4, 8-29-5, 8-24-27 (3 యిండ్లు)

హద్దులు: [తూ] దూబగుంట వెంకయ్యగారిమిల్లు మరియు స్థలం. [ద] బావనగారి తాలమ్మగారి యిల్లు. [ప] పిది. [ఉ] కొంతవరకు పిది, నేరెళ్ళ వేషయ్యగారిల్లు కొంతవరకు. ఈ హద్దులలోని షుమారు 60 చ.గం. భూస్థలం

వివరములు: డోరునెం. 8-24-27 8 అంకణముల త్రిసూలమందిరం.
,, 8-29-5 4 అంకణముల యిల్లు.
,, 8-29-4 10 అంకణముల యిల్లు.

8-2-72 తేదిన కావలిబ్రాంచిలోవుండు కావలి హౌస్‌బిల్డింగ్ సొసైటివద్ద సాయంత్రం 3 గంటలకు వేలం కాబడును.

3. పాటిదారుపేరు: జి. గోవిందరెడ్డి. కందుకూరుతాలూకా తింగరబొట్లపాళెంలో పాటిదారుకుండు స్థిరాస్తి వివరాలు:

P No.	S. No.	Extent A C	Enjoyment A C
102	4	3-76	3-76
	5	4-54	4-54
	410	4-82	4-82
	218	2-95	2-95
	221	4-43	4-43
	219-1	1-06	1-06
	211	0-31	0-31
325	226-2c	3-70	3-70
104	213	5-52	1-51

[తూ] అవనబోయిన వెంకటకృష్ణయ్యయొక్క పొలం. [ద-ప] డొంక. [ఉ] కూనం నిరంజనరెడ్డి మరియు యితరుల పొలాలు.

286	216	6-67	3-31

హద్దులు: [తూ] కూసం రామిరెడ్డి మరియు యితరుల పొలాలు. [ద] కూరపాటి రామకృష్ణారెడ్డి మరియు యితరుల పొలాలు [ప] రావనబోయిన వెంకటసుబ్బయ్యగారి పొలం. [ఉ] కుందాల వెంకటసుబ్బయ్య మరియు యితరుల పొలాలు.

వ. నెం. 104 స. నెం. 213 లో షుమారు రూ. 6000/- విలువచేయు పొగాకు బ్యారని గలదు. ఈ మూడవ అయిటమువారుకు యీ స్థిరాస్తిలో 5వ వంతు భాగముగలదు.

9-2-72 తేదిన కందుకూరుతాలూకా తింగరబొట్లపాళెంలో గ్రామదావడి వద్ద సాయంత్రం 3 గంటలకు వేలం వేయబడును.

M. V. Krishna Reddy, M.A.,H.D.C.,
Secretary, The Co-op Central Bank Ltd.,
No. 2523, NELLORE.

జమీన్‌రైతు

శ్రీ విరోధికృతు మాఘ బహుళ పంచమి శుక్రవారం 4-2-1972

భూమిశిస్తు వసూళ్లు

భూమిశిస్తు వసూళ్ళు ఇంతవరకు నెల్లూరు జిల్లాలో నాలుగు నెలసరి వాయిదాలలో జరిగేవి. ఫిబ్రవరిలో ప్రారంభమై, మేలో పూర్తి అయ్యేవి. ఈ పద్ధతి ఎన్నో దశాబ్దాలనుండి అమలులోవున్నది. రైతుపొక్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయబడిన పద్ధతి ఇది. స్వతంత్రం వచ్చిన తర్వాతకూడా ఈ పద్ధతే అనుసరింప బడుతుండినది. కాని ప్రభుత్వం ఏమి అభిప్రాయపడిందో ఏమో, ఈ సంవత్సరం నుండి ఈ పద్ధతిని మార్చేసింది. నాలుగు వాయిదాల బదులు రెండు వాయిదాలలోనే వసూలు చేస్తారట. అదీ ఫిబ్రవరి, మార్చి మాసాల్లోనే పూర్తి చేస్తారట. వ్యవసాయప్రభుత్వం అనుకునే మన ప్రభుత్వం ఏమి మార్చుదేసినా ప్రజాభావ్యతిరేకంగా, ప్రజలకు నష్టదాయకంగా వుంటుందే కాని; ప్రజలకు అనుకూలంగా, సౌకర్యంగా, లాభదాయకంగా వుండదు. దానికి నిదర్శనం శిస్తు వసూళ్ళనూచ్చే. బ్రిటిష్ ప్రభుత్వం శిస్తు వసూళ్లు నాలుగు వాయిదాలలో వసూలు చేస్తుండినదంటే, చెల్లించడానికి రైతులకు సులభంగా వుంటుందనే ఉద్దేశ్యంతోనే వసూళ్ళకు కూడా లము వుగా వుంటుందనే అభిప్రాయం వుండేవుండవచ్చు. అదీకాక నెల్లూరు జిల్లాకు, ఇతర జిల్లాలకు లేదా వుంది. సర్కారీ జిల్లాలలో నవంబరు నాటికే వరికోతలు ముగిసిపోతాయి; రైతు చేతికి డబ్బులొస్తాయి. నెల్లూరుజిల్లాలో జనవరి ద్వితీయార్ధంలోకాని కోతలు ప్రారంభంకావు. ఇప్పుడైతే ఫిబ్రవరిలో కూడా కోతలు జరుగుతున్నాయి. అదీకాక కోసిన వెంటనే నూర్పిడి జరగదు. వ్యవసాయేతరమైన కల్లాలవసతి వుండదు. పొలంలోనే కుప్పలువేస్తారు. నేల ఎండితేనేకాని నూరడానికిలేదు. నేల ఆరడమంటే మార్చి, ఏప్రిల్ నెలలోకాని జరగదు. కుప్పలు నూర్చి, ధాన్యం అమ్మితేనే డబ్బులురావు. అత్యధిక సంఖ్యాకులైన రైతుల పరిస్థితి ఇది. ఈ విషయం వ్యవసాయాధికారికి అనుభవపూర్వకంగా తెలుసు. అటువంటప్పుడు ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే శిస్తులు చెల్లించమని నిర్బంధిస్తే రైతుకు ఎంత కాదో వూహించండి. ప్రభుత్వం ప్రయత్నించి విఫలం కావడంతప్ప, ఫలితం వుండదు. నాలుగు వాయిదాలున్నప్పుడే అధికారులు శిస్తులు వసూలు చేయలేకున్నారు. విపరీతంగా బకాయిలు నిల్చిపోతున్నాయి. వ్యవసాయ సిబ్బందినిపేసి, 'స్పెషల్ డ్రైవ్' చేసినా సాధ్యం కావడంలేదు. అందువల్ల సంవత్సరం పొడవునా శిస్తు వసూళ్ళు జరుగుతూనేవున్నాయి. నాలుగునెలలో-అసీ అనుకూలమైన నెలలలో వసూలు చేయలేని ప్రభుత్వం, అననుకూలమైన నెలలో వసూలు చేస్తుందా? ఫిబ్రవరి-మార్చి మాసాల్లో వసూలు చేయగలుగుతుందా? బ్రిటిష్ ప్రభుత్వం వాలు గు నాయిదాలిచ్చినా, మే ఆఖరయ్యే వరకు బిల్లిగుర్వ బకాయి వుండేదికాదు. మొండి బాకీలుండి, వికారణాల వల్లనైనా వసూలు కొద్దిపాటిగా నిల్చినా, అమలనులు తమ స్వంత డబ్బుకట్టి, చేబాకీ చేసేవారు. ఆరోజుల్లో పాలనా పాటవం అంత బాగుండేది; ప్రభుత్వమంటే అంత అదవుండేది. ఇప్పటి ప్రభుత్వంలో మీరులేదు, అధికారులదిలువలేదు, గ్రామస్థాయిలో అసలు పరిపాలనేలేదు. నాలుగు మాసాలలో వసూలు చేయలేక సతమతమయ్యే ప్రభుత్వం, దాన్ని రెండు మాసాలకు కుదించుకోవడమనేది ఆలోచించి చేసిన పనిగా కనపడదు.

ఎన్ని మాసాలైనా వేసుకోనివ్వండి; అడ్డేపించవలసిన అవసరంలేదు; అడ్డేపింది లాభమూలేదు. ప్రభుత్వం కాబట్టి, వ్యవసాయాన్ని పాపిందాలనిలేదు! నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకైనా, ఈ రెండు మాసాలను ఫిబ్రవరి-మార్చి కాకుండా, కనీసం మార్చి-ఏప్రిల్‌గానన్నా మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. కలెక్టరుగారు ఈ విషయాన్ని గూర్చి ప్రభుత్వాకి ప్రత్యేకంగా వ్రాయవలసిందిగా కోరుతున్నాము.



కావలి మునిసిపల్ చేర్మెన్‌గా
ఏకగ్రీవంగా ఎన్నికైన
శ్రీ చక్కా సత్యనారాయణగుప్త
పూలమాలలను వేసుకోగలగడంకాదు;
వాటికి అర్హంగా పరిపాలించి గలగాలి!

మాటకచేరి

★★ గోపి ★★

★ నెల్లూరుపౌరుల ఈతిబాధల్లో కోతులు, దోమలు

★★ రేబాల పట్టాభిరామరెడ్డిజయంతి

ప్రశ్న: నెల్లూరు మునిసిపాలిటి సాధించిన ఘనకార్యములు కొన్నిండిని పేర్కొనుము?

జవాబు: రోడ్డు త్రవ్వించుట, గోతులు తీయించుట, కోతులను పోషించుట, దోమలను సమృద్ధిగా పెంపొందించుట.....

దాలు, ఈ నాలుగూకాకుండా వాటికి నూటికి నూరుమార్కులు యిచ్చితీరాల్సిందే! రోడ్డు, గోతులు అలావుంచండి— ఎంత రాసినా, యింకమొత్తుకున్నా ఆరేదికాదు, తీరేదికాదు. గుదులలేవుగనుక మా విధులు నిర్వహించలేకున్నామంటారు. అదంతా పెద్దగొడవ; పోనివ్వండి. మరి- అప్పటాల్ కోతుల, దోమలబాధలు నివారించడానికి కూడా నిధులుకావాలా; గ్రాంట్లురావాలా? ఒక్క వారంరోజులు పదిమందిని అవసరాన్ని కేటాయిస్తే, పదికాసులు వెచ్చిస్తే తీరే బాధలుగదాయిది!

కోతులకు దోమలకు మా నాయుడు పేరు ఒక్కటే పేమన్నరి ఒకప్పుడు గర్వపడ్తుండేవాడ్ని. ఇప్పుడు నెల్లూరునగరం నాగర్వము సర్వము ఖర్వము చేసిపారేసింది! నెల్లూరుపౌరుల ఈతిబాధల సుదీర్ఘ లిస్టులో ఇటీవల 'కోతిబాధలు' ముఖ్యమైకూచున్నాయి ఇంట్లో యే మాత్రం యేమూరినా వండుకున్నది, వుండుకున్నది చేతికి దక్కుతుందన్న ఆశవుండడంలేదు. శ్రీరామ థియేటరు సమీపాన కామాక్షినగర్లో నెన్నొకరోజు వొకయింట్లో బారసాల చేసుకొంటున్నారట. లడ్డు గిడ్డు దండిగాచేసి, శట్టళ్ళు పెట్టి, అదమరచారట. అంతే- రామసేన వచ్చిపడింది; సర్వం ఖాళీచేసిపోయింది! ఇలాంటిసంఘటనలు కొల్లలు!!

ఫలహారాలు పోతేపోయె- ప్రాణాలకు ముప్పతప్పితే చాలు. ఇళ్ళనుండు పెంకాయచెట్టునున్నవాళ్ళకు తెలుసా ప్రాణభయం. కోతులపుణ్యమాని యేక్షణాన పెంకాయరాలి నెత్తినపడి, 'ధర్మాత్ముడొరడు' అన్నట్లవుతుందోనని నాపోంట్లు వితుకువితుకుమనడం సహజం!

ఇక దోమబాధ చెప్పనలవిగాకుండా వుంది. రాత్రి 8 తర్వాత దోమతెరల్లోకి దూరుకోకుంటే ప్రళయకాలమనిపిస్తుంది. ఇక చదువుకునేదేంది, రాసుకునేదేంది?

దోమతెరలు కొనుక్కోగల్గిన స్తోమత వున్నవాళ్ళసరే- లేనివాళ్ళు, గుడిసెల్లో మురికికూపాల్లో నివసిస్తూ, కలికానిపిడ దొర్లాడేవాళ్ళు? ఎట్లా తీవిస్తున్నారువాళ్ళు. సుఖంగాబ్రతికే అవకాశాలు వాళ్ళకెలాగూ లేకండాచేశాము- కనీసం సుఖంగా నిద్రించేందుకుకూడా వీలుకోలేకపోతున్నారు!

మునిసిపాలిటి ప్రభుత్వులు తల్చుకుంటే యిది పెద్దపనులుకావు. వీధులు వూడ్చి దొడ్డవుతున్నాయి కాస్త మందు చల్లిస్తే వాళ్ళసొమ్మేంపోతుంది? మునికాలవలు పేరుకపోతున్నాయి; పట్టించుకునే నాథుల్లేరు! కోతులు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నాయి; ఆడిగేదిక్కులేదు. ఈ గబ్బు నెల్లూరిదికాదు; నెల్లూరు మునిసిపాలిటిది!

* * *

ఆదివారం సాయంకాలం వర్ధమాన సమాజం అధ్వర్యాన టౌనుహాలు రీడింగు రూములో రేబాల పట్టాభిరామరెడ్డిజయంతి జరిగింది. శ్రీ దుర్భా రామమూర్తి అధ్యక్షత వహించారు. పట్టాభిరామరెడ్డిగారి అస్థాన పండితుడనదగిన శ్రీ చదలవాడ జయరామశాస్త్రిగారు అర్థనూటపదహార్లతో సన్మానించారు. శాస్త్రిగారు-తను పట్టయ్య దంపతులకు భాగవతాది గ్రంథాలు చదివి వినిపించడం వగైరా సంగతులన్నీ అనర్గళంగా ఏకరువుపెట్టారు. మరపూరు కోదండరామరెడ్డి, రామమూర్తిరావు - పట్టయ్య సహృదయత, సౌశీల్యాలనుగూర్చి వర్ణించారు.

ఈ జయంతి కార్యక్రమ నిర్వహణ బాధ్యత యీసంవత్సరంనుండి శ్రీమతి రేబాల సుజాతమ్మగారే వహిస్తారట. అవును- అదే సముచితంగా వుంటుంది. తనభర్త స్మృత్యర్థంగా అయన కోరిక మేరకు బ్రాహ్మల్లో పశువందిరం నెలకొల్పిందామె; పైగా సొంత భవనాన్ని గ్రంథాలయాన్నికిచ్చి అయనపేరు చిరస్మరణీయం చేసింది. విశేషా అయన సంస్మరణం ఆమె బాధ్యత తో జరగడమే సముచితంగదా!

ఈనాడు ప్రతిపక్షాలు అవసరం!

ఐతే, ఎన్నికలు జరగవలసిందేనా? (మేము లోగా సూచించినట్లు వాయిదా వేయరా?) జరిగితే అన్ని పార్టీలవారు సిద్ధంగా వున్నారు. కమ్యూనిస్టు పార్టీ మాత్రం కొన్ని రాష్ట్రాలలో ఇందిరా కాంగ్రెస్‌తో పొత్తుకు దిగినది. మిగిలిన రాష్ట్రాలలో నామకహాపోటీచేస్తారు. మార్క్సిస్టుల తదితర వామపక్షాల సంగతి లోగానే విన్నాం.

భారతీయ జనసంఘం ఏమంటుందో విందాం: యుద్ధంలో గెల్పును తన పార్టీకే దక్కించుకొని ఎన్నికలలో లాభించవలెనని

వారం వార్త

ఇందిరా కాంగ్రెస్ పాటుబడడం తప్పని చెప్పి, జనసంఘ కార్యదర్శి జగదీశ్ మాథుర్ తన పార్టీకి అనుకూలమైన అంశాలను వివరించారు: "గత పార్లమెంట్ ఎన్నికలలో తనకే ఆశ్చర్యం కలిగినంత విజయాన్ని పొంది ఇందిరా కాంగ్రెస్‌పార్టీ ఆ పిమ్మట ఢిల్లీ మునిసిపల్ ఎన్నికలలో దెబ్బతిన్నది. ఆ తర్వాత అనేక రాష్ట్రాలలో శాసన సభలకు ఉపఎన్నికలు జరిగినపుడు మళ్ళీ ఆ పార్టీ పరాజయం పొందినది. అందువలన వోటర్లు తనకే సర్వదా అనుకూలమని ఆ పార్టీ భావించలేదు. ఢిల్లీలో, మధ్యప్రదేశ్‌లో మా పార్టీ మెజారిటీ సంపాదిస్తుంది. గుజరాత్‌లో, బీహార్‌వంటి రాష్ట్రాలలో బలమైన ప్రతిపక్షంగా సిద్ధమవుతుంది. మైసూరు, ఆంధ్రవంటి దక్షిణ రాష్ట్రాలలో మా పార్టీ పరిస్థితి బాగా బలపడుతుంది."

ఇంకా వినండి: "ముందుగా మేము చెప్పిందే ఆ పిమ్మట ఇందిరా కాంగ్రెస్‌పార్టీ చేసింది. మా పాలసీ తన పాలసీగా చేసుకుని ప్రధానమంత్రి అఖరున విజయం సాధించింది. యుద్ధంలో 'ఒకే దేశం, ఒకే పార్టీ, ఒకే నాయకురాలు' అని మా పార్టీ నాయకుడు ప్రకటించి, ఆ విధంగా అక్షరాలా మాపార్టీ నడచింది. ఇందిరా కాంగ్రెస్ ఉపనాయకులనేకమంది చేతులు ముడుచుకుని కూర్చొన్న సమయంలో జనసంఘ వాలంటీర్లు పూనికతో పనిచేసి మిలిటరీ అధికార్ల మెప్పును పొందినారు."

ఇంకావుంది: "స్వయంశక్తి అనేమాట ఎన్నడో అన్నాం మేము! విదేశీ సాయం లేకుండా దేశాన్ని ఆర్థికంగా (అటంబాంబుతో సహా) అభివృద్ధి చేయడానికి స్వదేశీప్లాన్ వేశాము. ఇప్పుడు ప్రధానమంత్రి స్వయంశక్తి అంటున్నది. ఇప్పటి మన ఆర్థిక విషమ స్థితికి బాంగ్లాదేశ్ గొడవ కారణం కాదు. అంతకుముందే అసలు మన అవలంబనలోనే దోషం వున్నది."


ఇంకావుంది: "కమ్యూనిస్టుపార్టీతో సన్నిహితమై ఇందిరా కాంగ్రెస్‌పార్టీ నియంతృత్వ పోకడలను మరింత అధికంగా ప్రదర్శిస్తున్నది. మొన్నటి యుద్ధం మూలాన ముస్లిములలో ఇందిరాకాంగ్రెస్‌పై ఆకర్షణ సన్నగిల్లింది. పార్టీల పరిస్థితి మారింది. ఆ వైపున ఇందిరా కాంగ్రెస్, ఈ వైపున జనసంఘ్-ఇదీ వరస!"

మాథుర్ వాక్యావళి మధురంగా వున్నది-తన పార్టీ అభిమానులకు! ఎంతవరకు ఆ అంచనాలు సరియైనవో త్వరలోనే తెలుస్తుంది.

* * *

గత పార్లమెంట్ ఎన్నికలలో ఆ జనసంఘ్‌తో కలిసి కృషిచేసిన నిజలింగప్ప కాంగ్రెస్ ఏమంటున్నది? ఐస్తేమేసవాల్ అంటున్నది. దాని పక్షాన సుచేత కృపలానీపలికింది: "మొన్నటి యుద్ధంరాగానే రాష్ట్రశాసనసభలకు ఎన్నికలు వాయిదా వేస్తామని సర్కార్‌వారు నిశ్చయించుకున్నారు. ప్రతిపక్షనాయకులతో సంప్రదించి ప్రధానమంత్రి ఆ పని చేసింది. విజయంరాగానే, ఆ సంకల్పాన్ని గంగలో కలిపి, ఎన్నికలలోకి ఆమె పార్టీ ప్రవేశం

—కొరవ 10 వ పేజీలో



పాకిస్తాన్ సైనికుల మానభంగాలను చిత్రహింసలను వివరిస్తూ ఘోరున విలపిస్తున్న బాంగ్లా మానవతులు. పాకిస్తాన్ సైనికుల మానభంగాలవల్ల గర్భవతులైన నాలుగువేలమంది కన్యలది ఆ ప్రభుత్వానికి క్లిష్ట సమస్యగా తయారైంది.

భుట్టో చిందులు, చిన్నెలు!

భుట్టో దినదినే కొత్తచిన్నెలు చిన్నెలు ప్రదర్శిస్తూ గంతులేస్తున్నాడు. ఈ పంక్తులందేలోపల ఇంకెన్ని చిందులు వేసి వుంటాడో?

ప్రపంచంలోని దేశాలనేకం బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తిస్తూవుంటే, "కొంచెం ఆగండి, అయ్యలారా! మేమూ మా తూర్పు సోదరులతో కలిసి మాట్లాడుకుంటాం" అని భుట్టో ప్రకటించాడు.

సంప్రదింపులకు సిద్ధమేగాని భారతదేశంతో - బాంగ్లాదేశ్‌తో ఏకంగా మాట్లాడను; విడివిడిగా మాట్లాడతాను-అన్నాడు భుట్టో. మాట్లాడడానికి మందిమాటవుంటే ఎట్లయినా సంప్రదించవచ్చు; ఎవరూ కాదనరు.

భారత్ అంటే ద్వేషం పోవలెను. బాంగ్లాదేశ్ స్వతంత్ర సీమ అనేభావం సమ్మతం కావలెను. ఈ రెండు దేశాలకు తనకు ఆ భావాలే ఆధారాలు – సంప్రదింపులకు.

మిగిలిన పాకిస్తాన్‌లోకూడా మిగలబోయేది ఈ రెండురాజ్యాలలోవున్న పద్ధతులే – ప్రజాస్వామికం, సోషలిజం, జాతీయవాదం, సెక్యులరిజం. బాద్‌షాఖాన్ దేనికోసం తపస్సుచేశాడో అది ఫలిస్తుంది. మొట్టమొదట్లోనే పాకిస్తాన్ ఆ పద్ధతులను అవలంబించేట్టుంటే కాశ్మీర్ పాక్‌సీమలో కలిసివుండడానికి భారతీయులు అంగీకరించేమార్గం తాను అన్వేషిస్తానని ఆయన అన్నాడు. కాని, అప్పుడాయనమాట చెవిదూరేస్థితిలో వుండినారా పాక్ ప్రభువులు!

ఈవేళ సింధీలు, బలూచీలు, పఖ్తూన్లు పంజాబీలతో సమానంగా స్వేచ్ఛను మిగిలిన పాకిస్తాన్‌లో అనుభవించేదశ వచ్చింది.

భుట్టో నెరుక్కునే నిజమైన అంశాలు రెండే: బాద్‌షాఖాన్ పుత్రరత్నమైన వలీఖాన్‌తో, బలూచీగాంధితో, సింధీ ప్రజానాయకులతో సంప్రదించుకుని, అందరికీ

లోకవృత్తం

అనుకూలమైన రాజ్యపద్ధతిని అనుసరించడమా లేక తన నియంతృత్వంతో తానే భస్మమై పోవడమా?

భుట్టో సోషలిస్టు కావచ్చును. అతడి చర్యలు బడా-బడా సంపన్నులకు కంటకం కావచ్చును. జనప్పుడు వారి విద్రోహాన్ని కేవలం సైనిక శక్తితో, పోలీస్ బలగంతో అణచివేస్తాడా? ప్రజల అండదండలు, సోషలిస్టు భావాలుగల మిగిలిన శక్తులు కలిసిరాకపోతే, యాహ్యా – అయూబ్ – ఇస్కందర్ మీర్జా - అంతకు ముందు వారు- ఈ భావతు శక్తులు విజృంభించి భుట్టోను నేలమట్టం చేయలేవా?

కాసేపు సోషలిస్టుగా, కాసేపు నియంతగా, కాసేపు ప్రజాస్వామికవాదిగా, కాసేపు రాజకీయ పారంగతుడుగా, కాసేపు రాజకీయవేత్తగా వేషాలువేస్తే నాటకం రక్తి గట్టదు. నాటకంలో ఎవరి పాత్రను వారు సముచితంగా నిర్వహించక తప్పదు. భుట్టోకు ఈమాత్రం గ్రహించే ఓపిక–నిదానం కలిగితే అతడే ఈ ఉపఖండాన నూత్న అధ్యాయకర్తగా రూపొందగలడు లేదా పాక్ నియంతలలో ఆఖరివాడై పోతాడు.

* * *

కాలపురుషుడు చిత్రమైనవాడు. పాకిస్తాన్‌కోసం బాద్‌షాఖాన్ ఎంత బాధపడ్డాడు! అతణ్ణీ, కుటుంబాన్నీ ఎన్ని హింసలపాలుజేసినారు పాక్ ప్రభువులు! చివరకు బాంగ్లాదేశ్ అవతరించింది; అనగా దూరాన, తూర్పున వున్న బంగాలీలకు మోక్షం దొరికింది. ఆఫ్గనిస్తాన్, రష్యా గట్టిగా తోడ్పడివుంటే పాక్తూనిస్తాన్ ఏనాడో వచ్చేది. కాని అంతవరకు అవి వెళ్ళలేదు. బాద్‌షాఖాన్ సాహెబును ఆఫ్గన్‌సీమ ఆదరించింది. అంతకంటెమించి ఏమీ చేయలేకపోయింది. పాకిస్తాన్‌తో సత్‌సంబంధంకోసమే చివరివరకు రష్యా రాజ్యం ప్రయత్నించింది.

పాకిస్తాన్ మరీ వక్రించేసరికి, ఇటు చైనాను అటు అమెరికాను కల్పేసరికి, రష్యారాజ్యం పాక్‌రాజ్యంపట్ల తన వైఖరిని మార్చుకున్నది. చరిత్రాత్మకమైన భారత-సోవియట్ సంధి జరిగింది. బాంగ్లాదేశ్ విమోచన సమరానికి, భారత-పాక్ మహాసంగ్రామానికి సాయం బ్రహ్మాండంగా చేకూరింది.

—కొరవ 10 పేజీలో



If it's really leakproof it must be Crompton's

మీ ట్రాన్‌సిస్టర్ రేడియోలకు!

"క్రాంప్టన్ సెల్సు"

మూడుసార్లు సీలుచేయబడిన మొట్టమొదటి నిజమైన

లీక్ ప్రూఫ్ డ్రై బ్యాటరీ సెల్సు

మామూలుగా మీరు ఉపయోగించే, బ్యాటరీలకంటె, రెండింతలకాలం పనిచేస్తవి. నిజమైన లీక్‌ప్రూఫ్ బ్యాటరీ అంటే

క్రాంప్టన్ బ్యాటరీలు!

అన్ని ఫ్యాన్సీ రేడియో డీలర్లవద్ద దొరుకుచున్నవి.


నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:

టి. సుబ్రహ్మణ్యం అండ్ కో.

ఆర్. ఆర్. వీధి, (ఉయ్యాలకాల్వ వీధి),

నెల్లూరు-1.

ఫోను: నెం. 1159



బాంగ్లా విముక్తి పోరాటంలో చేతులు, కండ్లు పోగొట్టుకొని పూనా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ముక్తివాహిని యువకిశోరాన్ని గుండెనిండుగా విదార వదనంతో పలుకరిస్తూ అభినందిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ

ఎడగారు అడుగుకు అనుకూలమైంది

'మషూరి' వరి

ఫలితాలు : ప్రత్యక్షానుభవాలు

'మషూరి' వరిని ఈ సంవత్సరం నెల్లూరు జిల్లాలో చాలమంది వేశారు. నెల్లూరుజిల్లా పరిస్థితులకు దీని వ్యాపార శక్యం ఏపాటిదో తెలిసికోడానికి వ్యవసాయ శాఖవారు ప్రదర్శన క్షేత్రాలను కూడా ఏర్పాటుచేశారు. ఆ రైతుల అనుభవాలను, ఫలితాలను తెలిసికోవడం మంచిది.

వై. వి. రెడ్డి

వరి ప్రయోగాలలో నెల్లూరు జిల్లాకు సంబంధించి శ్రీ వై. వి. రెడ్డిగారిని ముందు చెప్పుకోవాలి. కొత్తరకమనేది నెల్లూరుకు దిగుమతికి ముందే, వై. వి. రెడ్డిగారి పొలం చేరివుంటుంది. విత్తనాల వ్యాపారానికికాదు ఆయన ఉత్సాహమంతా, ప్రయోగదృష్టే కారణం. అందరు రైతుల వలె కాకుండా, నారు మొదలు పంట వరకు నిశితంగా పరిశీలిస్తారు వై. వి. రెడ్డిగారు. పంట విషయంలో కాని, ఇతర గుణాల విషయంలో కాని ఆయన అభిప్రాయాలలో అతిశయోక్తి ఉండవు. అందువల్ల వరి రకాన్నిగూర్చి ఆయన అభిప్రాయాలు ప్రమాణంగా తీసుకోదగి వుంటాయి.

వై. వి. రెడ్డిగారు మషూరి మూడు ఎకరాల్లో వేశారు. అదీ దొంగసంబరు అడుగను కుంటాను. 1-9-71 తేది నారు పోశారు; 1-10-71 తేది నాటారు. నత్రజని 75, ఫాస్ఫేటు 40, పొటాష్ 40 వేశారు. తెగుళ్ళేమీ ఆశించలేదు. 18-1-72 తేది కోశారు. ఎకరాకు 2 పుట్ల 5 తూముల దిగుబడి వచ్చింది. మషూరి వడ్లు తేలిక అనే అభిప్రాయముందని, అది సరికాదని; ఒక తూము మొలగొలుకు, ఒక తూము మషూరి సరిచూస్తే, మషూరి 1½ సేరు ఎక్కువ పట్టాయని, ఆ తేడా పాటించ తగిందికాదని వై. వి. రెడ్డి గారంటారు. ఎడగారు పైరు వేసిన తర్వాత, మొలగొలుకు బదులు మషూరి వేసుకోవడం రైతుకు సౌకర్యమని వై. వి. రెడ్డిగారి సలహా. మషూరి గడ్డికధర పుట్టి రూ 640 లు కాబట్టి, ఆ విషయంలో కూడా గిట్టుబాటేనని వారి అభిప్రాయం. పొటాష్ వేసితీరాలంటారు వారు. పొటాష్‌వల్ల వడ్లు నాణ్యత, పాకం రాగలవంటారు.

ఇవీ వారి అనుభవాలు, అభిప్రాయాలు.

నా అనుభవం

నేనూ మషూరి వేశాను. 1-9-71 తేది నారు పోశాను. అక్టోబరు 3 తేది మొదలు మూడు రోజులపాటు వేశాను. 19-1-72 తేది కోశాను. ఎకరాకు 1పుట్టి16తూముల వంతున పంట వచ్చింది.

దుక్కిలో 28:28 కాంప్లెక్స్ యకరాకు 50 కిలోలు, తర్వాత యూరియా 25 కిలోలు, కడావటగా 22:0:11 మిశ్రమ ఎరువు 34 కిలోలవంతున వేశాను. నాటిన 20 రోజులకు, అంటే చిత్తకార్తె అతివృష్టిలో పైరువెల్లువకు గురైంది. వెల్లువతర్వాత గమాక్సిన్ యకరాకు 25 కిలోల వంతున కొట్టించాను. నారుకుకూడా యేమీ కొట్టలేదు. ఇదీ జరిగిన కృషి. ఇదివరలో ఎడగారు తర్వాత ఆలస్యంగా మొలగొలుకు వేసేవాణ్ణి; పుట్టి యేడుం పండించేటప్పటికి తలప్రాణం తోకకువచ్చేది. రసాయనిక యెరువులు యెక్కువవేసేవాణ్ణి; మందులు కనీసం మూడుసార్లయినా కొట్టించేవాణ్ణి. మషూరిపైరానికి హాయిగావున్నది!

పంట విషయంలో ఇప్పటివరకు నేను విన్నఫలితాల్లో వై. వి రెడ్డిగారిదే అత్యధికం అని చెప్పాలి. అల్లీపురంలో ఎడగారు తర్వాత కాకుండ, ముదురుకోపునవేసిన ఒక రైతుకు ఎకరాకు రెండుపుట్లు పండిందట. కోవూరులో పి. వి సుబ్బారెడ్డిగారు ఎడగారు తర్వాత వేశారు; 1 పుట్టి 15 తూములు అయింది. గండవరంలో అల్లా మద్దుకృష్ణారెడ్డి-అబ్బాయిరెడ్డి సోదరులు జులై 27 తేది నారుపోసి, సెప్టెంబరు 2 తేది నాటారు; ఎకరాకు 1 పుట్టి 18 తూముల వంతున అయింది. మాకు తెలిసినవి ఇవి. తెలియవలసినవి చాలవున్నాయి.

పైరుమీద ఎవరు అంచనావేసినా రెండుపుట్లకు తక్కువకావన్నారు; నా పైరుకు సంబంధించేకాదు, మషూరి ఎవరిదిచూసినా అట్లనే అనిపిస్తుంది. కాని ఇందులోవుండే ప్రధానమైనలోపం గింజరాలుడు ఎక్కువగావుంది. నాకు ఎకరాకు మూడునాలుగు తూములైనా రాలివుంటాయి; రాలినగింజలు కయ్యంతా పరచినట్లుండినాయి. నాకే కాదు, అందరికీ అట్లనే రాలినట్లున్నాయి. గుంటూరుజిల్లాలోకూడా రాలుతుందా అని అడిగాను; వాళ్లకూ ఇట్లనే రాలుతుందట; కాని ఎక్కువగా పండుతుందికాబట్టి, ఈ రాలుడును వారు లక్ష్యపెట్టరట. నిజమే; మనసొప్పక పోవచ్చుకాని, లక్ష్యపెట్టాల్సిన అవసరం లేదేమోననిపిస్తుంది. కోసేటప్పుడు రాలినంతగా, మోసేటప్పుడు రాలలేదు. కర్ర వద్ది మీద కోస్తే రాలుడు తక్కువ; ఒకకయ్య ఆ విధంగా కోయించి చూశాను.

వ్యవసాయశాఖవాళ్లు 60 ఎన్. సిఫారసు చేశారు. నా పొలానికి అది చాలలేదనిపించింది. ఎకరాకు ఇంకో అరబస్తా యూరియావేసివుంటే, ఫలితం ఇంకకొంత బాగుండేదనిపించింది. నత్రజని కొరతని ఏమీ తెలియని నాకే అనిపించింది. మషూరికి పిల్లపిగిలే స్వభావం లేదన్నారు. కాని నా అనుభవంలో బల్క్‌హెడ్ కంటే తక్కువగా ఏమీ గంటకట్టకుండా పోలేదు. ఐదు పిలకల మొదలు పద్దెనిమిది పిలకలవరకు నేను చూశాను. వెన్నుమీద తడిస్తే మొలకెత్తే స్వభావంవున్నదన్నారు. వై. వి. రెడ్డి గారు నీరు స్ప్రే చేయించి చూశారట. ఈ సంవత్సరం నీరు స్ప్రే చేయాల్సిన అవసరం లేదు. ఎందువల్లనంటే మంచు విపరీతం. ప్రొద్దున్నే పొలానికి పోతే, వెన్నుల నుండి బొట బొట నీరు కారకుండేది. ఇంత తడిసినప్పటికే మొలకెత్తనప్పుడు, ఇంక మొలకెత్తే ప్రశ్న లేదు. 'బ్లాస్ట్' దీనికి సహజంగా వచ్చే తెగులన్నారు; కాని ఈ సంవత్సరం నా పైరుకే కాదు, ఎవరి 'మషూరి'కి కూడా రాలేదు. బ్లాస్టే కాదు, వీరకమైన తెగులూ రాలేదు. నా పొలంలో అక్కడక్కడా గుత్తులు గుత్తులుగా చల్లతెగులు (లీఫ్ రోలర్) కనపడింది. నేను వ్యవసాయశాఖ వాళ్ళతో సలహాపడే లోపుగానే అదినశించిపోయింది. పైరునాగు ఎక్కువైనందువల్ల, తెగుళ్ళు రాలేదేమోనని అనుభవజ్ఞులు అభిప్రాయపడడం జరిగింది.

'మషూరి' లోని మరో సుగుణం- వెల్లువకు బాగ తట్టుకునేట్టుంది. నా పొలంలో రెండు కయ్యల్లోని పైరు మూడు నాలుగు రోజుల పాటు నీళ్ళల్లో వుండిపోయింది; వెల్లువ పోయిన తర్వాత పైరంతా పాడిపోయినట్టుచ్చింది. చెల్లితిని పోయిందనుకున్నాను. కాని తర్వాత అది రావడం చూస్తే ఆశ్చర్యం వేసింది. బుచ్చిలో మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారి మషూరి రెండుసార్లు వెల్లువదెబ్బ తిన్నదట. దున్నేయాలనుకున్నారట. ఆ పైరు ఎకరాకు 1½ పుట్లు అయ్యేట్టుందని ఆ వ్యవసాయ విస్తరణాధికారి చెప్పారు.

ముదురునారువేయడంవల్ల దిగుబడితగ్గుతుందా? ఇది పరిశీలించవలసిన విషయం. వై. వి. రెడ్డిగారు, నెలనారు వేశారు; నాతోటి పైనచెప్పినఇద్దరుముగ్గురు రైతులు ఆరేడు వారాల నారువేశారు. వై. వి. రెడ్డి గారికి 2 పుట్ల 5 తూములు రావడానికి, మాకు రెండు పుట్లకంటే తగ్గడానికి నారు ముదరడమే కారణం అనుకోవాలా? భూమి స్వభావం అనుకోవాలా? మరి కొందరి అనుభవాలు వింటేకాని ఏ నిర్ణయానికి రాలేము.

ఎడగారు అడుగుకు మషూరి మేలని నాస్వంత అనుభవం. అక్టోబరులో వేసినా దాదాపుగా రెండు పుట్ల వంతున పండడమేగాదు; మఖకార్తెలో వేసిన మొలగొలుకుతోబాటు జనవరిలోనే కోతకు వచ్చేస్తుంది. వేరుశెనగవంటి పైర్లు పెట్టుకోడానికి మంచి అనుకూలం. అక్టోబరులో వేసే బల్క్‌హెడ్ ఫిబ్రవరిలోగాని కోతకు రాదు. వెట్లాలోకూడా నీళ్ళు చాలక, వంపు నీళ్ళు వేయవలసి వస్తుంది. మషూరికి ఆ బాధ లేదు. ఆలస్యంగా వర్షాలువచ్చి కొద్దిపాటిగా చెరువులు నిండే మెట్టగ్రామాలకు మరీ మేలేమో!

మషూరిని సాగుచేసిన ఇతర రైతులు కూడా తమ అనుభవాలను వ్రాయగలరని ఆశిస్తాము.

— శ్రీరామమూర్తి

రైతు లోకం

'ఇథరెల్' వాయువుద్వారా అరటి గెలలను మగ్గించే క్రొత్తపద్ధతి

పచ్చిఅరటిగెలలను పొగపెట్టి మగ్గించే పద్ధతిని అనేకరాష్ట్రములలో అవలంబిస్తున్నారు. ఈ పద్ధతి ప్రకారము గొదాములలో అరటిగెలలనువుంచి, కుండలలో పిడకలు, బొగ్గులు, కొబ్బరిపీచు మొదలైనవాటిని అంటించి పొగ పెట్టుతారు. ఈ పొగవలన అరటి గెలలు మగ్గుతాయి. కొన్నిచోట్ల నేలలోపలి భాగమున గోతులు తీసి, వాటిని తడిమన్నుతోమెత్తి, ఆ గోతులలో ఒక మూలగా అరటిగెలలను పేర్చి పొగపెట్టుతారు.

ఈ పద్ధతిలో రెండుమూడు రోజులు వరుసగా పొగపెట్టవలసి వుంటుంది. ఒక్కొక్కప్పుడు అంతకంటె యెక్కువ కాలము పొగపెట్టాలి ఈ గెలలు 5, 6 రోజులలో మగ్గుతాయి. ఈ విధముగా మగ్గినపళ్ళతొక్కల పైభాగమున ఒక్కొక్కప్పుడు నల్లని మచ్చలు, డాగులు ఏర్పడతాయి. అంతేకాక యిటువంటి పళ్ళు పొగవాసన వేస్తాయి. బజారుమధ్యలోని గొదాములలో పచ్చిఅరటిగెలలను చాటువేసి, పొగపెట్టుటకు గొదాముల యజమానులు, చుట్టుపట్ల ప్రజలు అంగీకరించరు. అరటి

ఐ. సి. ఎ. ఆర్.

పళ్ళవర్తకులు సాధారణముగా 24 నుండి 48 గంటలలో పచ్చిగెలలను మగ్గపెట్టి అమ్ముటకు ప్రయత్నించుతారు. అందుచేత పొగపెట్టే పద్ధతిని కాకుండా ఇథరెల్ వాయువును పంపి పచ్చిఅరటి గెలలు 48 గంటలలోనే మగ్గునట్లు శాస్త్రజ్ఞులు చేయగలిగారు.

—కొరవ 8 వ పేజీలో

నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

జలుబు, తలనొప్పి, బెణుకులు, కండరాలనొప్పి—వీటిని తక్షణం చల్లగా తగ్గించుకోండి. బాధగా వున్న చోటమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 76 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అరాచేసే పెద్దసీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.



అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది.
నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ [illegible]

మద్రాసులో
మీకు సుఖం

★

నెల్లూరు రుచులతో భోజనం,
నెల్లూరు పరిచయస్తులు,
నెల్లూరి మర్యాద,
అంతా నెల్లూరు వాతావరణం

★

దయచేసి
విడిదిచేయండి

హోటల్ నవయుగ
బోర్డింగ్ & లాడ్జింగ్

1 బిషప్ అవెన్యూ రోడ్డు
మైలాపూరు
మద్రాసు-4.

టెలిఫోన్: 76164.

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట – నెల్లూరు.

జాతీయ రక్షణనిధికి
ఉదారంగా విరాళాలివ్వండి.
మీ విరాళాలను ముఖ్యమంత్రికికాని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికికాని, జిల్లాకలెక్టరుకుకాని పంపండి.
అనుమతిలేని వ్యక్తులకు సంస్థలకు విరాళాలు యివ్వకూడదు.

గ్రామశక్తికి ఆత్మబలి!

సాక్షాత్కారంకోసం చెయ్యి నరుక్కొని ప్రాణాలుకోల్పోయిన వవ్వేరుయువకుడు

ఇన్నకామ్యార్థం శక్తులకు పనమేలను బలివ్వడం ఈ నాగరిక యుగంలోకూడా జరుగుతూనేవున్నది కాని; దేవత సాక్షాత్కారంకోసం అమాయకంగా ఆత్మబలి దానంచేసిన సంఘటన వినలేదు. హృదయ విదారకమైన ఇటువంటి సంఘటన కోవూరు తాలూకా వవ్వేరులో జరిగింది.

అవూర్లో కొండలమ్మ అనే గ్రామశక్తి వున్నదట. ఆ గ్రామంలోని యాదవుల్లో రోజు ఒక కుటుంబంవారు పూజచేస్తారట. రమణయ్య అనే ఒక ఇరవై ముప్పయి వీళ్ల గొల్ల యువకుడికి చాలకాలంనుండి శాళికాదేవిని సాక్షాత్కారం చేసుకోవాలనే అభిలాష వుండట. తన కోర్కెను ఎవరికైనా చెప్పాడో లేదో తెలియదు; కడకు తన భార్యతోనైనా చెప్పాడో లేదో తెలియదు. ఈమధ్య ఒకరోజు ఎవరో ఒక మాంత్రికురాలు కాబోలు ఆ వూరికివస్తే ఆమెను అడిగాడట—శాళికాదేవి సాక్షాత్కరిస్తుందా అని. ఎందుకు సాక్షాత్కరించదు; తప్పక సాక్షాత్కరిస్తుందని ఆమె చెప్పిందట. సాక్షాత్కారానికి ఆమె ఏమైనా కిటుకులు చెప్పిందో ఏమో తెలియదు.

సదరు రమణయ్య జనవరి ఆఖరులో ఒకరోజు అభ్యంగనం చేశాడట; బుచ్చిరెడ్డిపాలెం వచ్చాడట. పదివనెండురూపాయలిచ్చి ఒక పెద్దకత్తి చేయించాడట. అమ్మవారిని అలంకరించడానికి కొత్తగుడ్డ కొన్నాడట; పూలహారాలు కొన్నాడట; అరటిపండ్లు కొన్నాడట. వీటన్నిటికితోడు బ్రాంది, తెగుళ్లమందైన ఫాలిడాల్ డబ్బా కూడా కొన్నాడట. అన్నీ తీసుకొని ఆ

పల్లెల వార్తావళి

కొండలమ్మ గుడికి పోయాడట. విగ్రహాన్ని అలంకరించాడట. పూజచేశాడట. బ్రాంది త్రాగాడట. కత్తితో చెయ్యి నరుక్కున్నాడట. ఆ గ్రామశక్తి ప్రత్యక్షం కాలేదేమో, బాధ భరించలేక ఫాలిడాల్ త్రాగాడేమో, మరురోజు పూజారి పోయేసరికి విగ్రహానికి ఎదురుగా సాష్టాంగంగా మ్రొక్కుతున్నట్లుగా పడివుండినాడట. భక్తిలో లీనమై పడివున్నాడేమోనని, అపూజారి చాలసేపు లోపలకు పోకుండా, ద్వారం వద్దనే వుండి చూస్తుండినాడట. ఎంతసేపు చూచినా ఆ భక్తుడు లేవలేదు. కడకు లోపలికిపోయి చూడగా ఖండిత హస్తంతో గ్రామశక్తిలో ఐక్యమై పోయివుండినాడట!

ఘోరమైన ఈ వుదంతాన్నిగూర్చి వింటుంటే గుండె స్తంభించిపోయింది. మనం ఆటవిక యుగంలో లేముగదా అనే సందేహం కలిగింది. ఈ రమణయ్యకు ఇద్దరు పిల్లలట. భార్య మొన్న సంక్రాంతి రోజుల్లో కన్నదట. అమాయకంగా, వెర్రిగా చేజేతులా ప్రాణం తీసుకున్న రమణయ్య ఆత్మశాంతికి ఒక అశ్రుబిందువు వదలుదాం. అతని చిత్త స్థయిర్యానికి, మనోనిబ్బరానికి, అంధభక్తికి జేజేలు చెప్దాం!

—మా. వి.

అవి - ఇవి

● అల్లూరు పూర్వవిద్యార్థి సంఘం నిర్వహించిన ఆటలపోటీలలో వాలీబాల్‌లో కందుకూరు టీము, బాడ్మింటన్‌లో మాచవరంటీము విన్నర్సుగా వచ్చాయట. బుచ్చి, నెల్లూరుటీములు రన్నర్సట. అల్లూరు పాతవిద్యార్థి, మద్రాసు క్రిస్టియన్ కాలేజి లెక్చరరు శ్రీ యం. సౌందరరాజన్ బహుమతులు పంచారట.

● అల్లూరు పాలసేకరణ కేంద్రానికి 12 తేదీ బుచ్చిసమితి అధ్యక్షుడు శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ అల్లంపాటి రామరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో, నెల్లూరు

—కొరవ 8 వ పేజీలో



గత 21 తేదీ కలిచేడులో మైరామైన్స్ వెల్ఫేర్‌ఫండు కమ్యూనిటీసెంటరు వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన యస్. పి. సభిమణి శ్రీమతి రత్నశ్రీకాంత రెడ్డి (ఎడమవైపు మొదటివారు), బహుమతి ప్రదానం చేసిన కలెక్టరు పత్ని శ్రీమతి గిరిజా వీరరాఘవన్ (రెండవవారు), సభ్యురాండ్రు.

నెల్లూరు ఆస్పత్రులు – 1

ఫామిలీ ప్లానింగ్‌దృష్ట్యా పిల్లల ఆస్పత్రి పెద్దదికావాలి!

నెల్లూరు ఆస్పత్రులను ఒక్కసారి అలా తొంగిచూచి, వాటిని గూర్చి నాలుగు మాటలు వ్రాయాలనే సంకల్పం కలిగింది. ఇటీవల ఆర్.ఎల్. రెడ్డిగారి పిల్లలఆస్పత్రిని చూడడం తటస్థించింది. దానితర్వాతనే ఈసంకల్పం. నెల్లూరులోవున్నన్ని రకాల ఆస్పత్రులు మెడికల్ కాలేజీలున్న తిరుపతి, కర్నూలువంటిచోట్లకూడాలేవనిచెప్తుంటారు. విశాలమైన, ఆధునికమైన, అందమైన పెద్దాస్పత్రి, క్షయాసుపత్రి, కుష్ఠుఆస్పత్రి పిల్లల ఆస్పత్రి, ప్రసూతిఆస్పత్రి, ఫామిలీ ప్లానింగు ఆస్పత్రి, అంటురోగుల ఆస్పత్రి—వైద్య విద్యార్థి శిక్షణకు ఎన్నిరకాలు కావాల్నో, అన్నీ నెల్లూరులో అమరి వున్నాయి. ఇవి నెల్లూరు నాయకులు కష్టపడి, ప్రయత్నించి, కృషిచేసి సంపాదించినవికాదు; దాతలచొరవ, నెల్లూరు ప్రాప్తం వల్ల వచ్చాయి. దురదృష్టమంతా వైద్యకళాశాలకు నోచుకోకపోవడమే! ఆ తలంపు వున్న రాజకీయవాది, ప్రజాసేవకుడుకాని నెల్లూరులో లేరు. అదే విచారకరమైన అంశం.

పిల్లల ఆస్పత్రిని కలయచూచి, బయట, చెట్టునీడన కూర్చొని ఆట్లా ఆలోచిస్తుంటే మనసు ఎట్లెట్లనో పోయింది. ఆర్. ఎల్.



డాక్టరు శ్రీనివాసులురెడ్డి

రెడ్డి ఎంత పుణ్యాత్ముడోఅనిపించింది. ఒక్క బిడ్డ అమాయక ప్రాణం ఆ ఆస్పత్రిలో కాపాడ బడిందంటే, దాతజన్మ ధన్యమైనట్లేగదా! ఆయన వదాన్యత సార్థకత చెందినట్లేగదా! ఆర్. ఎల్. రెడ్డిగారు ఆ ఇంటిని తన నివాసం క్రిందనే వుంచుకొని

—కొరవ 12 వ పేజీలో

దేశరక్షణనిధి విరాళాల ప్రవాహం!

నెల్లూరుజిల్లాలో దేశరక్షణనిధి బుధవారంవరకు 15 లక్షల 64 వేలు వసూలైంది. జిల్లా 'టార్గెట్' 16 లక్షల 8 వేలట; అంటే ఇంక 44 వేలు వసూలైతే లక్ష్యం నెరవేరుతుంది. బహుశా శుక్రవారంలోగా, అంటే ఈ సంచిక పూర్తయ్యేలోగా, ఆ 44 వేలూ వసూలు కాగలవని ఆశించవచ్చు.

రాష్ట్రంలో ఏ జిల్లాలోను ఇంత మొత్తం వసూలు కాలేదు. ఏ జిల్లా లక్ష్యాన్ని చేరుకోలేదు. నెల్లూరుజిల్లామాత్రం ముందడుగు వేయగలిగిందంటే, అందుకు కారణం కలెక్టరు శ్రీ వీరరాఘవన్ గణనీయమైనకృషి, ఇతర అధికార్ల పరిపూర్ణ సహకారమని చెప్పక తప్పదు. రక్షణనిధి అంటే దేశభక్తికి సంకేతం అన్నమాట. రక్షణనిధి విషయంలో నెల్లూరుజిల్లా ముందడుగు వేసిందంటే; నెల్లూరు మండలీయుల దేశభక్తికి అది నిదర్శనమని చెప్పాలి. అధికార పలుకుబడితోనో, వొత్తిడితోనో వసూలు చేశారనిపించుకున్నా, నెల్లూరు జిల్లాకు ఘనమైన కీర్తిని ఆర్జించిపెట్టారు శ్రీ వీరరాఘవన్. అందుకు ఆయన్ను



రాష్ట్రంలో నెల్లూరుకు ఘనత తెచ్చిన కలెక్టరు శ్రీ ఎం.ఎస్. వీరరాఘవన్

హృదయపూర్వకంగా అభినందించాలి; కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సందర్భంలో అన్ని శాఖల అధికార్ల, ముఖ్యంగా రివెన్యూశాఖాధికార్ల కృషిని చొరవను మరువలేము.

రక్షణనిధి విరాళాల వివరాలు మాకు నేరుగా అందినంతవరకు దిగువ యిస్తున్నాము. ఇవన్నీకూడా కలెక్టరుగారి మొత్తంలో చేరినవే.

కోవూరు సమితి

పంచాయితీ సమితుల్లో 50వేలు వసూలు చేసి కోవూరు ప్రథమస్థానం అలంకరిస్తుంది.

సమితి వసూళ్ళ వివరం: సమితి సిబ్బంది రూ 4000, సమితి ప్రెసిడెంటు రాటంరెడ్డి వెంకటరామరెడ్డి 1200; వి. ఆనందరావు (పడుగుపాడు), పాలిచర్ల జనార్దనరెడ్డి (మానేగుంటపాడు), పొన్నలూరు చంద్రప్రసాదరెడ్డి (విడవలూరు), మోరా నారయ్య (కొడవలూరు) తలా 1116; వి. కోటేశ్వరరావు (కొడవలూరు) 100; బుద్ధి రమణయ్య, యల్లసిరి నారాయణరెడ్డి, ఉల్లా రంగారెడ్డి (కోవూరు) తలా రూ 558; ఎం. వెంకటేశ్వరరెడ్డి (వావిళ్ళ), వందిపాటి సుబ్బరామరెడ్డి

—కొరవ 11 వ పేజీలో

వాకాడు సంస్థలు— కవి ఉండేల

జిల్లేళ్ళు మొలచెడు పల్లెలో విజ్ఞాన
మల్లికల్‌పూయించు మహనీయకర్షకా!
అందుకోవయ్య! జోహరు! నేదురుమల్లి!
పేదవిద్యార్థులకు పెరటి కల్పకవల్లి!

కవి-ఇంజనీరు శ్రీ ఉండేల మాలకొండారెడ్డి పద్మశ్రీ బాలకృష్ణారెడ్డిగారినిగూర్చి పంపిన పద్యం ఇది. జనవరి 15 తేదీ శ్రీ బాలకృష్ణారెడ్డిగారి జన్మదినం. ఆ సంద

—కొరవ 8 వ పేజీలో

శ్రీ విజయ ఫైనాన్స్ కార్పొరేషన్

రిజిష్టర్డు నెం. 2623.

16/31 జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు-1

బెనిఫిట్ కమ్ సేవింగ్సు స్కీము

30-1-72 తేది మూడవ "డ్రా"

613 శీలం రాజమ్మ W/O నరసపనాయుడు, శ్రీనివాసఅగ్రహారం, నెల్లూరు
124 ఛత్రపతి స్టీలు సెంటరు, సుబేదారుపేట, నెల్లూరు.
1418 యం. వెంకటరత్నం, లెక్చరరు, వి. ఆర్. కాలేజి, నెల్లూరు.
462 గోనుగుంట నిర్మలాకుమారి D/o శ్రీరాములుశెట్టి, 30 అమ్మగంస్ట్రీట్, మద్రాసు-1.
1066 ఎ. వెంకటేశ్వరరావు C/o శ్రీ వెంకటేశ్వర టింబర్ కంపెనీ, సింగరాయకొండ.

మెషీన్ తయారీ

సిమెంటు కాంక్రీటు పైపులు

3 అంగుళముల డయామీటరు మొదలు 4 అడుగుల డయామీటరు వరకు అన్ని సైజులలో అన్నిరకములు ఇండియన్ స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం తయారుచేసి యివ్వబడును.

మీ అవసరాలనుగూర్చి మా యింజనీరుతో సంప్రదించవచ్చును.

కృష్ణా ఇండస్ట్రీస్

నవలక్‌తోటలు - నెల్లూరు-2.

— ఫోన్: ఫ్యాక్టరీ 809; ఇల్లు 539 —

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

ఆయిల్ యింజను

మంచి కండిషనులోవున్న 5H.P. ఇంగ్లీషు పెట్టరు యింజను అమ్మబడును.

వివరములకు:

కె. వి. ఆర్. బ్రదర్స్,

పొగతోట – నెల్లూరు.

వధువు కావాలి

వరుని వయసు 21 సంవత్సరాలు III Year Graduate తమ్మ గుంట బ్రాహ్మణ, టౌను కాపురం నెలసరి ఆదాయం రూ. 1000 లు. వరకట్నం ముఖ్యంకాదు.

వధువు: 15, 16, 17 సంవత్సరాల వుండాలి. మధ్యతరగతి బ్రాహ్మణకుటుంబమునుండి కావాలి. ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:

Advt. Box No. 186
THE ZAMIN RYOT,
NELLORE.

ఫోను: 80

శ్రీనివాసా క్లాత్ షో రూమ్

కోవూరు : నెల్లూరుజిల్లా

మా సంక్రాంతి ప్రత్యేక బహుమతి కూపన్ల

డ్రా (30-1-72) బహుమతి విజేతలు

1 వ బహుమతి : ట్రాన్సిస్టరు రేడియో (మర్ఫీ) వద్దిపాల బుజ్జమ్మ W/o ధర్మారెడ్డి కోవూరు.

2 వ బహుమతి : రిస్టువాచి, చీతిరాల నరసింహులు, బింబమూరు.

3 వ బహుమతి : ఆగ్ఫా కెమెరా, సయ్యద్ మహరుల్లా, దినవదుగుపాడు.

4 వ బహుమతి : ఎలక్ట్రిక్ ఇస్త్రీపెట్టె ఎస్. మునస్వామి (R & B) రేగుంటపాడు.

5 వ బహుమతి : అలారం టైంపీసు. ములుమూడి కోటారెడ్డి, S/o రాఘవరెడ్డి, ఎల్లాయపాళెం.

6 వ బహుమతి : క్యారమ్సుబోర్డు, తిరివీధి గరటయ్య, రైల్వేరోడ్డు, కోవూరు.

స్పెషల్ కన్సొలేషన్:

ప్రయిజు నెం. 1: మ్యాజిక్ పక్షి (Drinking Bird) Sk. రంతుల్లా, సబ్‌యిన్‌స్పెక్టరు, కోవూరు.

ప్రయిజు నెం. 2: మ్యాజిక్ లేడీ ఫొటో, దానా రమణయ్య S/o వెంకటయ్య బింబమూరు.

మా సంక్రాంతి బహుమతి స్కీములో పాల్గొనిన యావన్మందికి డ్రా జయప్రదముగా నిర్వహించిన న్యాయ నిర్ణేతలుకు, శ్రేయోభిలాషులకు మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.

ముప్పసాని అళ్వారుశెట్టి,

Mrs. ముప్పసాని రంగనాయకులుశెట్టి.

రైతులకు సదవకాశము

ఎకరమునకు రు 2000 అంతకంటె ఎక్కువ నికరాదాయమును పొందదలచిన రైతులు

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్సు కంపెనీవారు

నిర్వహించే హైబ్రిడ్‌సజ్జ విత్తనము ఉత్పత్తిలో పాల్గొనండి

పండిన విత్తనము కంపెనీవారు ముందే నిర్ణయించిన ధరకు కొనగలరు. పూర్తి పంటకాలమున, కంపెనీ సాంకేతిక నిపుణులు అవసరమగు తగు సలహాల నివ్వగలరు. ఈ విత్తన ఉత్పత్తికి కావలసిన మగ, ఆడ విత్తనములను కంపెనీవారే సప్లయిచేయగలరు.

విత్తనము నట్లు వేయుటకు ఫిబ్రవరినెల మంచితరుణము. ఇప్పటివరకు షుమారు 400 ఎకరములలో హైబ్రిడ్‌సజ్జ విత్తనము ఉత్పత్తి చేయుటకు రైతులు ఎక్కువసంఖ్యలో ముందుకువచ్చియున్నారు. అదనముగ 200 ఎకరములలో ఈవిత్తనమును ఉత్పత్తి చేయించుటకు కంపెనీవారు నిర్ణయించిరి. కావున వుత్సాహముగల రైతులు పూర్తి వివరములకు ఈ క్రిందివారిని సంప్రదించగలరు. ఇంతవరకు కాంట్రాక్టుఇచ్చినరైతులు ఫౌండేషన్ విత్తనము (మగ, ఆడ విత్తనములు) ఈక్రింది అడ్రసువారినుండి తీసుకొనవలసినదిగా కోరుచున్నాము.

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్సు కంపెనీవారి డిస్ట్రిబ్యూటర్సు:

శ్రీనివాస సీడ్సు సప్లయర్సు,

17/117 ట్రంకురోడ్, నెల్లూరు.

ఉత్తరక్రియలు

నాతక్కాగారి కుకుముల అక్కులయ్య భార్య అదిలక్ష్మమ్మ 20-1-72 తేదీన స్వర్గస్తురాలయినది. ఆమెకు ఉత్తరక్రియలు తన స్వంత ఇంటిలో గండవరమునందు 9-2-72 తేదీ బుధవారం నాడేక జరిపించబడును.

ఇట్లు,
పల్లాలరామయ్య.

ఇండ్ల అమ్మకము

నెల్లూరు రంగనాయకులపేట ఇసుక డొంకలో 8 వ వార్డులో 245, 245-1, 245-2, 245-3, 246 నెంబర్లుగల ఐదు యిండ్లు అమ్మబడును. బాడుగలకిచ్చుకొనుటకు అనువైనవి.

— వివరములకు —

జి. సుబ్రహ్మణ్యం,

8/65 రంగనాయకులపేట-నెల్లూరు.

నెల్లూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

నెల్లూరు మునిసిపల్ పబ్లిక్ హెల్తువారి A·P·N. 432 లారికి అవసరమయిన కొత్తపార్టులువేసి, కావలసిన రిపేర్లు అన్ని చేసి లారీకి క్రొత్తబాడీకట్టి సరి అయిన కండిషన్‌లోకి తెచ్చుటకుగాను సీలువేసిన టెండర్లు 21-2-72 తేదీ సాయంత్రము 4 గంటలకు కమీషనరుగారిచే స్వీకరించబడును. నిర్ణీతమైన ఫారములో వచ్చిన టెండర్లు అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును టెండరు పెట్టుదలచినవారు రూ 100 లు దరావతుకట్టి, రసీదును టెండరుతో జతపరచవలెను. 21-2-72 తేదినగాని అంతకుముందుగాని రూ. 2 లు చెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును. ఆఫీసు టైములో లారీని తనిఖీచేయుటకు అనుమతించబడును:

షరా: లారీకి ఆరుమాసములు గ్యారంటీ యివ్వవలయును. ఆరునెలలలోపల వచ్చు రిపేర్లు ఉచితముగా వారి సామానులతో సహా చేయవలయును. మునిసిపాలిటి ఆ రిపేర్ల దార్జి ఏమాత్రము భరించదు.

కె. వి. సుబ్రహ్మణ్యం,
కమీషనరు.

ఒంగోలు అ. సబ్‌జడ్జికోర్టులో

I.A. 3139/70, I.A. 3140/70 in S. C. 64/68.

బుర్రా కృష్ణారెడ్డి – పిటిషనరు (వాది)
కొణిజేటి మంగమ్మ, కొణిజేటి అంజనేయులు —5,6 రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లకు నోటీసు:

పైదావాలో 5 వ రెస్పాండెంటు భర్త, 6 వ రెస్పాండెంటు తండ్రిఅగు బ్యాల నరసింహము (D1) చనిపోయినందున, అతని వారసులుగ పైవారిని దావాలో చేర్చమని 5 వ రెస్పాండెంటును 6 వ రెస్పాండెంటు మైనరుకు గార్డియనుగా నియమించమని పైపిటిషన్లు దాఖలుచేసియుండగ పైవారి హాజరునిమిత్తం పైకోర్టువారు పైదావాను 19-2-72 కు వాయిదా వేసియున్నందున సదరు 5, 6 రెస్పాండెంట్లు ఆరోజు పుదయం 11 గంటలకు పైకోర్టునందు హాజరైతమ ఆక్షేపణలు తెలుపుకొనకున్న వ్యవహారము వారి పరోక్షమందు తీర్మానించబడును.

—నాగిశెట్టి రంగారావు,
వాది అడ్వకేటు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ముత్తుకూరులో రెండు ప్రతీకార హత్యలు!

ముత్తుకూరులో 31 తేదీ పట్టపగలు పొలంలోవుండిన కాకుటూరు విజయమోహనరెడ్డి వురఫ్ బుజ్జిరెడ్డి; అతని తలమనిషి మాబూసాహెబ్ దారుణంగా హత్యగావింపబడినారు.

బుజ్జిరెడ్డి, కూలీలు వరికోస్తుండగా, పొలంలోనే ఒకసాలలో పడుకొనివుండినాడట; అతని తలమనిషికూడా అక్కడే వుండినాడట. హరిజనులు గొడ్డళ్లువగైరా మారణాయుధాలతో వచ్చి ఇద్దర్నీ నరికి పారిపోయారట. బుజ్జిరెడ్డి మారుమాట లేకుండా ప్రాణాలు విడిచాడు; సాహెబు కొద్దినిముషాలతర్వాత మరణించాడట. ఈహత్యలు జరిగిన పొలం వూరికి అరఫర్లాంగు వుంటుందట.

ముత్తుకూరులో పార్టీలున్నాయి. రెడ్లు ముస్లింలు ఒకటి; హరిజనులు యాదవులు ఒకటి. హరిజనుల సంఖ్య ఎక్కువ. గత సంవత్సరం కమ్యూనిస్టుల భూ ఆక్రమణోద్యమంతో గొడవలు ప్రారంభమయ్యాయట. హరిజనులు బుజ్జిరెడ్డి పొలాన్ని ఆక్రమించడం; అతను అధికార్లద్వారా దాన్ని విడిపించుకోవడం; గత మార్చిలో హరిజనులు ముస్లింల ఇండ్లపై దాడి జరపడం; హరిజన నాయకుడు, కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు మన్నెం వెంకటయ్య హత్యగావింపబడడం జరిగింది. ఈ హత్యానేరంలోని నలుగురు ముద్దాయిలలో ఈ బుజ్జిరెడ్డి ఒకడు. ఆ కేసు క్రోసివేయబడింది. హరిజనులు ఆ క్రోధాన్ని మనసులో పెట్టుకొని, అవకాశం కొరకు ఎదురుచూస్తూ 31 తేదీ ఈ ఘోరానికి వొడికట్టినట్లుంది.

హత్యలు జరిగిన సమయంలో బుజ్జిరెడ్డి, అతని తలమనిషి త్రాగి, మత్తులో పడుకొని వుండినారట. లేకుంటే ఈ విపత్తు సంభవించివుండేదికాదని అంటారు. అదీకాక, ఆరోజు హరిజనుల సంచలనాన్ని చూచి, బుజ్జిరెడ్డి అభిమాని ఎవరో అనుమానించి జాగ్రత్త పడమని చీటీవ్రాసి పంపాడట; బుజ్జిరెడ్డి దాన్ని తీవ్రంగా తీసుకున్నట్లులేదు. ఆ ఉదయం ఆయన భార్య పొలానికి పోవద్దని బ్రతిమలాడిందట. మృత్యువు సమీపించినపుడు ఇవన్నీ మనసుకెక్కవుగదా! బుజ్జిరెడ్డికాని, సాహెబుకాని నలభైయేళ్లలోపు యువకులు; తల్లిదండ్రులు, భార్యబిడ్డలు వున్నవారు.

ముత్తుకూరులో ఈ హత్యలకు కమ్యూనిస్టు రాజకీయాలే కారణమంటున్నారు. గతసంవత్సరం హరిజనుని హత్యతర్వాత రైట్‌కమ్యూనిస్టు నాయకులు రాజీకి ప్రయత్నించారట; వెంకటయ్య కుటుంబానికి బుజ్జిరెడ్డి ధనసహాయం చేయుటకు సిద్ధపడినాడట. కాని మార్క్సిస్టులు ప్రవేశించి ఆరాజీప్రయత్నాన్ని భగ్నపరచారట. ఆ క్రోధాగ్నికి ఆజ్యం పోయబడుతూ, ఈ రెండుహత్యలకు దారితీసింది.

ఈ హత్యల సందర్భంలో అరెస్టులేమీ జరగలేదు. హరిజనుల్లో యువకులందరూ పరారట. ఈహత్యలు గ్రామంలో భయోత్పాతాన్ని కల్గించాయి.

కరీంనగర్‌వాసి హత్య?

నెల్లూరు పోలీస్టేషనుకు చేరువగా రామలింగాపురంలో ఒకమిద్దెమీద కరీంనగర్‌జిల్లావాసి డి. బాలకృష్ణఅనే 33ఏళ్ల వైశ్యయువకుని శవం వుండినది. అతను ఒక స్త్రీతో అరూములో కాపురముంటున్నాడట. అతనికి ముత్తుకూరువాసి ఒకరు స్నేహితుడట. అమె అల్లూరుకుపోయి మరురోజురాగా, రూముకు తాళంవేసి వుండినదట. తలుపులుతెరువగా బాలకృష్ణ శవం వుండినదట. ఎండ్రిన్‌కలిపిన పాలగ్లాసు ప్రక్కనవుండినదట. పోలీసురిపోర్టు చేయబడింది. ముత్తుకూరు వైశ్యస్నేహితుడు పరారట.

నామినేషన్లు: పోలింగు తేదులు

నామినేషన్ల గడువు 8 తేదీ వరకు. 9 తేదీ పరిశీలన. ఉపసంహరణలు 11 తేదీ లోగా జరగాలి.

నెల్లూరు, కావలి, అల్లూరు, ఆత్మకూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల పోలింగు మార్చి 5 తేదీ.

ఉదయగిరి, కోవూరు, రాపూరు, సర్వేపల్లి, గూడూరు పోలింగు మార్చి 8 తేదీ.

ఓట్లలెక్కింపు మార్చి 11 తేదీ.

మైపాడు హత్యల విచారణ– ఆదిలోనే హంసపాదు!

కళారాణి, చంద్రికారాణి హత్యలకేసు విచారణ జిల్లా సెషన్సు కోర్టులో 31 తేదీ ప్రారంభమై, ఆదిలోనే హంసపాదుపడి వాయిదా వేయబడింది. 31 తేదీ అమ్మాయిల తండ్రి శ్రీ దివుకుల లక్ష్మణశాస్త్రి, ఎదురు తిరిగిన ప్రత్యక్షసాక్షి పఠాన్‌కాజ నారయ్యలను విచారించారు. గెస్టుహౌస వాచ్‌మన్ దేశయ్యను బోనులో కెక్కించి రెండు ప్రశ్నలు వేసి ఆ రోజు విచారణ ముగించారు.

విచారణ ప్రారంభం కాగానే జిల్లాజడ్జి శ్రీ డి. ఎల్. ఎన్. రాజు కేసును రెండుగా విభజిస్తూ ఆర్డరువేశారు. కుట్ర, ఎత్తుకపోవడం, మానభంగం, హత్య నేరవిచారణ జిల్లా కోర్టులో జరిగేట్లు; సాక్ష్యాన్ని మరుగు పర్చడం, తప్పుడు రికార్డు సృష్టించడం, ఫోర్జరి చార్జీల విచారణ అడిషనల్ జిల్లా కోర్టుకుపంపేట్లు జిల్లాజడ్జి వుత్తరువువేశారు. మొదటిరోజు విచారణ సాఫీగానే సాగింది.

1 తేదీ విచారణ మొదలవగానే ముడిపడింది. పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కొండా రామచంద్రారెడ్డి ఒకే సంఘటనకు సంబంధిన కేసును రెండుగా చీల్చడం సముచితం కాదని ఆక్షేపించారు. జడ్జిగారికి, పి. పి. కి వాగ్వివాదం జరిగింది. ఆ ఆర్డరు మీద హైకోర్టుకు అప్పీలు చేసికోడానికిగాను విచారణ వాయిదా వేయాల్సిందని పి. పి. కోరారు జడ్జి నిరాకరించారు. తర్వాత పి. పి. కేసు విచారణ యింకో కోర్టుకు ట్రాన్స్‌ఫరు చేయమని హైకోర్టును కోరదలచామని, విచారణ వాయిదా వేయాల్సిందని మెమోవేశారు. చాలాసేపటి విచారణ 15 తేదికి వాయిదా వేయబడింది.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పాతవి పుట్టి 1-కి		900-00
,, (క్రొత్తవి)	,,	600-00
జి. ఇ. బి. 24	,,	640-00

ఎలక్షన్ ముచ్చట్లు

(మొదటిపేజీ తరువాయి)

చూడాలి. సత్వర ఫలితంమాత్రం ప్రతి నియోజకవర్గంలో అసంతృప్తి ఆ క్రో శం గము తీవ్రంగావుంది. ప్రతి నియోజక వర్గంలో పోటీ—లి దట్టంగావుంది. సమా వేశాలు, సమాలోచనలు, వ్యూహాలుదశలో వుంది పరిస్థితి. పి. సి. సి. ప్రెసిడెంటు శ్రీ అస్మాయిల్ యీ సైకా తం పోటీ లేకుండా వస్తారనుకున్నారు ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఒక్కసైనా ఏకగ్రీవంగా వస్తుందా అనే అనుమానం కలుగుతున్నది.

జిల్లాలోని 11 నియోజకవర్గాల యీ నాటి పరిస్థితి యిది:-

సూళ్ళూరుపేట

సమితి మాజీఅధ్యక్షుడు శ్రీ రామకృష్ణా రెడ్డి వగైరాల ప్రోత్సాహంతో శ్రీ కటారి మునుస్వామి పోటీచేయవచ్చునట. ఇంకో అభ్యర్థికూడా వుండవచ్చు.

వెంకటగిరి

ఇటీవల రాజాగారలతో వుండిన శ్రీ అల్లం కృష్ణయ్య మళ్ళీ వ్యతిరేక గుడారం లోకి పోయాడట. అంటే పోటీచేయబోతు న్నాడన్నమాట. పోటీ తీవ్రంగానే వుండ బోతుంది

గూడూరు

ఈ నియోజకవర్గం వాతావరణం అయోమయంగావుంది. రెండుపిల్లులువివాద పడితే కోతి తీర్పుచెప్పినట్లు, వేమారెడ్డి రామచంద్రారెడ్డి — నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి పోటీలమధ్య అభ్యర్థిత్వం శ్రీమతి టి. కె. శారదాంబకు వచ్చింది. ఈ సామ్యాన్ని ముఖ్యమంత్రే చెప్పాడట. అంతటితో అంతంకాలేదు ఈ రెండు పెద్దశక్తుల ఘర్షణ. బహిరంగ పోరాటం పోయి శీతల యుద్ధం ప్రారంభమైందా అనిపిస్తుంది. శారదాంబకు డమ్మీగా చంద్రశేఖరరెడ్డిగారు నామినేషన్ వేస్తున్నాడు. ఎన్. సి. తమ్ముడు శ్రీ శ్రీనివాసులురెడ్డి అనుయాయు లందరికీ వ్రాసి, పంది మార్పులంతో, తప్పెట్ల తాళాలతో స్వతంత్రుడుగా నామి నేషన్ దాఖలు చేస్తున్నాడు. శ్రీనివాసులు రెడ్డి వ్రాసిన కార్డును పట్టుకపోయి ముఖ్య మంత్రికి చూపించి; యిదంతా మోసం, కడకు శారదాంబచేత విత్ డ్రా చేయించి, నల్లపరెడ్డి వాళ్ళు నాటుకోబోతారు అని మేగోరె వగైరాలు నివేదించారట. ఈ పరి స్థితుల్లో వేమారెడ్డి రామచంద్రారెడ్డికి టికెట్ ఇవ్వవలసిందిగా కోరారట. డమ్మీ పేరు

మీదుగా చంద్రశేఖరరెడ్డి వేస్తున్నాడు కాబట్టి, ముందు జాగ్రత్తగా వేమారెడ్డి రామ చంద్రారెడ్డి ఒక నామినేషన్ పత్రం వేసి పెట్టవచ్చు నంటారు.

శివయ్య ఎవ్వడూ ఇటువంటి సంకట స్థితిని తెచ్చిపెడుతుంటాడు. తనఅన్న శార



ఆనం వెంకటరెడ్డి

(నెల్లూరు)

దాంబ పేరు సూచించి, ఆమె విజయానికి ముఖ్యమంత్రికి హామీ యిచ్చి వచ్చాడని; ఇప్పుడు తాను తన స్వబుద్ధితో వేసినా, చంద్రశేఖరరెడ్డి వేయించాడని లోకం అను మానిస్తుందని; అది తనఅన్న భవిష్యత్తుకు



ఎల్. వి. కృష్ణారెడ్డి

(రాపూరు)

దెబ్బగనే తలంపుకూడా అతనికిరాదు. అదే విచిత్రం. 1967 లో ఇట్లనే ఎగిరాడు, తర్వాత విరమించుకున్నాడు. ఈసారి నామినేషనే దాఖలు చేసేస్తున్నాడు. ఇది కొనవరకు నిలుస్తుందో, 11 తేది లోగా

ఉపసంహరించబడుతుందోకాని; ఇందులో ఏదో పెద్దకుట్ర, మోసం వుందని ప్రతి ఒక్కరు అనుమానిస్తున్నారు. ఏమిచెప్పినా నమ్మలేకున్నారు. నల్లపరెడ్డివారి ఈ వైఖరి కడకు రామచంద్రారెడ్డికి టిక్కెట్ తెచ్చి పెడుతుందా అని వారి అభిమానులే ఆందో ళన చెందుతున్నారు.

చంద్రశేఖరరెడ్డి శివయ్యచేత విత్ డ్రా చేయిస్తానంటాడు; తన తమ్ముడు నామి నేషన్‌నూ వుపసంహరించుకుంటా నంటాడు. రేపు (5 తేది) తిరుపతికిపోయి ముఖ్యమంత్రికి ఆ విధంగా హామీయిచ్చి రాగలననికూడా అంటున్నాడు. నమ్మేవాళ్లు నమ్మవచ్చు; నమ్మలేనివాళ్లు నమ్మక పోవచ్చు. ఈసారి తప్పటడుగువేస్తే ఎన్. సి. కి భవిష్యత్తే లేదని హెచ్చరిస్తూ ఈ పరిశీలకుడుమాత్రం ఎన్. సి. మాటమీద విశ్వాసం వుంచుతున్నాడు!

సర్వేపల్లి

వెంకటాచలపతిగారి పోలయ్య అను కున్నట్టే ఎగిరిపోయాడు. కాంగ్రెస్ అధ్య క్షుడు సంజీవయ్య రావాలనుకున్న నానా దాస్ వచ్చాడు. నానాదాస్‌ను గెలిపించ గలమని ఆనంవారినుండి హామీ తీసుకునే సంజీవయ్యగారు ఈమార్పు చేశారట. ఆ హామీ ఫలితమే—వెంకటరెడ్డిగారికి నెల్లూరు సీటునికూడా అంటారు. జగజీవన్‌రాం సిఫా రసు వుండిన బి. రమణయ్య ప్రసక్తే వచ్చి నట్లు లేదు.

ఇక్కడ పోటీసంగతి ఇప్పుడే చెప్ప లేము. బహుశా రామిరెడ్డి దశరథరామరెడ్డి కూడా ఈసారి బుద్ధిమంతుడు కావచ్చు; దాస్‌నే సపోర్టు చెయ్యవచ్చు. ఇది మాపూహ.

నెల్లూరు

టవున్ సీటును ఆనంవెంకటరెడ్డిగారు పొందగలగడం వారికి గొప్పవిజయమనే మా అభిప్రాయం. టవున్ సీటుకు వెంకట రెడ్డి కంటే బలమైన అభ్యర్థిలేడు. ఆయన గెలుపుకు అనుమానంలేదు.

జనసంఘం మాధవరావు నామినేషన్ వేశాడు. లెఫ్టుకమ్యూనిస్టు అర్థవ్వవున్నాడు. రైట్‌కమ్యూనిస్టులు అభ్యర్థిని పెట్టేట్టులేదు. ఇంకో అభ్యర్థియెవరైనా వుంటారా?

డి. యం. కె. దురాక్రమణచేసి, ఎం. ఎ. ఖాదర్‌ను నెల్లూరుకు దింపింది.

రాపూరు

పాపం! యల్. వి. కృష్ణారెడ్డి యింత తిరిగి, యింతశ్రమపడి, యింతపోట్లాడి ఆఖరుకు రాపూరుసీటు తెచ్చుకున్నాడంటే సానుభూతి కలుగుతున్నది. సంవత్సరం ఒడినుపడిన శ్రమంతా దండగేమోనని పిస్తుంది. ఏమంటే—రాపూరు అతనికి కొత్త ఇటుఆనంవారి వర్గమో, అటు వారి వ్యతిరేక వర్గమో బలపరిస్తేతప్ప, కృష్ణా రెడ్డికి పలితేమగపిలేదు. నిరుత్సాహ పరచడం మా వుద్దేశ్యంకాదు; వాస్తవ పరిస్థితియిది. నెల్లూరు కానప్పుడు, కృష్ణా రెడ్డి కొంత ఆలోచించివుండవలసింది.

రాపూరుతాలూకా ప్రజలలో గాఢమైన అసంతృప్తి ఒకటుంది. ఇరవైపేళ్ళ నుండి పరాయివాడిని పంపించడమేకాని, స్థాని కుడికి అవకాశంలేదు. ఈ కొరత, ఈ స్థానికత్వము కొట్టవచ్చినట్లుకనబడుతుంది. సంజీవరెడ్డి అభ్యర్థి కాకపోవడంతో ఈ స్థానికాభిమానం కట్టలు తెంచుకొంటుందా అనిపిస్తుంది. ఇది ఎంతవరకు పోయిం దంటే; ఈ సీటు స్థానికుడికివ్వకుండా, పరాయివాణ్ణి తమమీద రుద్దినందుకు నిర సనగా కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా ఇవ్వామా అనేంత వుద్రేకం దేగారామగోపాలరెడ్డిలో గోచరించింది. రామగోపాలరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడికి ఎన్నికలముందే వ్రాశాడు ఈ సారి స్థానికునికివ్వవలసిందని కోరుతూ. నువ్వుల వెంకటరత్నం నాయుడు స్వతం త్రుడుగా పోటీ చేస్తాడట. ఈయనది బల

మైన అభ్యర్థిత్వం కాబోతుంది. రామగోపాల రెడ్డిని నొప్పించి, కృష్ణారెడ్డికి వేయించాలని రఘునాథరెడ్డి ప్రభృతుల ప్రయత్నం వున్నట్లుంది. రఘునాథరెడ్డి రామగోపా ల్‌ను తనను కలసుకోవలసిందిగా పెళ్ళిగ్రాం ఇచ్చాడట కాని రామగోపాల్ వెంకట రత్నం నాయుడు వెనుక గట్టిగా నిల బడేట్లుంది.

ఆనం వారు ఏమిచేస్తారో చూడాలి.

కోవూరు

పెళ్ళకూరు అప్పుడే నియోజకవర్గంలో ఒక రౌండువేసేసినట్లున్నాడు. రౌతవలో, స్పీకులో ముందు ఈయన్ని చెప్పాలి! ఇక్కడ జనసంఘంపోటీ వుండేట్లులేదు. రైట్ కమ్యూనిస్టు అభ్యర్థి వున్నాడుకాని; ఎందువల్లనో ఈపార్టీ అంటే లేబర్ లో కూడా నిరసనాభిప్రాయం కనబడుతుంది పెళ్ళకూరు నక్కతొమ్ము త్రొక్కాడు!

కావలి

సుబ్బులనాయుడే అభ్యర్థి. రేపో ఎల్లుండో ప్రకటన జరగవచ్చు.

అయ్యపరెడ్డి, కొండపనాయుడుగారల పోటీ వుంటుందంటున్నారు. జిల్లాలో ఎక్కడాలేని పాడుకులతత్వం ఇక్కడ తాండవిస్తున్నది. ఈ ఎన్నికలో అదిపోతే బాగుణ్ణు!

ఉదయగిరి

చెంచురామయ్య మంచివాడు; యోగ్యుడు; అర్హుడు. కాని వ్యక్తిగా అంత బలమైన అభ్యర్థికాడు. ఆనంవాళ్ళ కృషిని బట్టి వుంటుంది. చెంచురామయ్య పరిస్థితి.

స్వతంత్రపార్టీ అభ్యర్థిగా నర్రవాడ సర్‌పంచ్ మాదాల తిమ్మయ్య పోటీ చేస్తా డట.

ఆత్మకూరు

కంచర్ల శ్రీహరినాయుడు వూరుపేరు లేనివాడు; రాజకీయాలు, సేవలు-ఇటువంటి వేమీ ఎరుగనివాడు. సంజీవరెడ్డి దించిన బొమ్మ ఈయన.

కొండయ్యకు ఇవ్వలేదనే అసంతృప్తి, ఆగ్రహం నియోజకవర్గంలో వున్నదట కొండయ్య స్వతంత్రంగానైనా పోటీచేయా లనే వొత్తిడి వుందట. కొండయ్యకుమాత్రం తిరుగుబాటుచేసే వుద్దేశ్యంలేదట; హైదరా బాదునుండేరాలేదు. ఎవరో ఒకరు వుండేట్లే వుంది. బహుశా రేపు తేలవచ్చునట.

అల్లూరు

ఆర్. డి. ఆర్. సుళభంగా ధాన్స్‌కొట్టే తాడు. పాతకాంగ్రెస్ అభ్యర్థిగా పార్ల మెంటుకు పోటీచేసినా, ప్రధానిని పల్లెత్తు

STOP PRESS

నామినేషన్లు

4 తేది సాయంత్రంవరకు వివిధ నియో జక వర్గాలకు వేయబడిన నామినేషన్ల వివరం:

నెల్లూరు
ఆనం వెంకటరెడ్డి (కాం.)
అన్నదాత మాధవరావు (జ. సం)

రాపూరు
నువ్వుల వెంకటరత్నంనాయుడు (స్వ)
దేగా రామపిచ్చిరెడ్డి (స్వ.)
నందిమండలం వెంకటరాజా (స్వ)

ఆత్మకూరు
కె. శ్రీహరినాయుడు (కాం.)

గూడూరు
టి. కె. శారదాంబ (కాం)
నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (స్వ)
నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి (స్వ)

వెంకటగిరి
ఓరేపల్లి వెంకటసుబ్బయ్య (కాం.)

ఉదయగిరి
పి. చెంచురామయ్య (కాం.)
అల్లంపాటి చిన్నారెడ్డి (స్వ.)
గణపం రాజారామరెడ్డి (స్వ)

కోవూరు
పెళ్ళకూరు రామచంద్రారెడ్డి (కాం)

మాట అనలేదని, పెద్దమనిషి అని ముఖ్య మంత్రి చెప్పాడట. దాంతో సి ఐ సి 'ఎస్' అన్నదట. జిల్లాలో గ్యారంటీగా కాంగ్రెస్ గెలిచే సీట్లలో ఇదొకటి.

వికారమైనా లేకుండా, విరోధమూ లేకుండా పాపిరెడ్డికి సీటురాలేదంటే, దురదృష్టం అనాలి. అంతే!

ఇక్కడ మార్క్సిస్టు జక్కా వెంకయ్య పోటీవుంది.

జిల్లాలో పరిస్థితి ఎవరికివారే యమునా తీరే అన్నట్టుంది. ఒక నాయకత్వంలేదు; ఒక కట్టుబాటులేదు. అరాజకంగా వుండ బోతుంది చూడండి! —మా.రా.వ.

రక్షణ నిధి

16లక్షల 23వేలు!

నెల్లూరు జిల్లాలో రక్షణనిధి "టార్గెట్" మించిపోయింది; 3తేది సాయంత్రానికి రూ 16,23,686-30 వసూలైంది.

విజమూరు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

ఇందుమూలముగా, తెలియజేయడమేమనగా, క్రిందికనుపరచిన పను లకు 10-2-72 తేది సా. 3 గంటలలోపుగా సీలు టెండర్లు, యగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి దాఖలు చేసుకోవలెసినది. అదేరోజు సా. 3-30 గంటలకు, టెండర్లదార్ల సమక్షములో, సీలుటెండర్లు తెరువబడును. ఇతర విషయాలు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనేది. ధరావతు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావతు మొత్తం
1.	పంచాయతి ఆఫీసు బిల్డింగు కట్టుటకు	రూ. 20,000	రూ. 1000
2.	నదింపూరు మెయిన్‌రోడ్డుకు కుడిప్రక్కన డ్రైయిను కట్టుటకు:	5000	250
3.	,, ,, యెడమప్రక్కన	5000	250
4.	యల్లపల్లిపాలెం ,, కుడిప్రక్కన డ్రైయిను కట్టుట:	5000	250
5.	,, ,, యెడమప్రక్కన డ్రైయిను కట్టుట:	5000	250

సయ్యద్ అహమద్ హుసేన్,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, విజమూరు గ్రామపంచాయతి.

నెల్లూరు జిల్లా ఆత్మకూరు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా ఆత్మకూరు గ్రామపంచాయతీకి ఈదిగువ తెలియపర్చిన అయిటములకు 16-2-72 తేది సాయంత్రము 3-30 గంటలవరకు సీలువేసిన టెండర్లు పంచాయతి కార్యనిర్వాహకాధికారిగారిని లేక వారి అనుమతిపొందిన వారిగారిని తీసుకొనబడి అదేరోజుసాయంత్రం 4 గంటలకు హాజరైన టెం డరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతిటెండరుతోటి డిపాజిట్టు చెల్లిం చిన రశీదు జతపరచవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాల మందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	చెల్లించవలసిన డిపాజిటు
1	1971-72 సంవత్సరంనకు పంచాయతి పబ్లిక్ హెల్తు సిబ్బందికి చెప్పులు (పాదరక్షలు సప్లయిచేయుట	రు. 15/-
2	పంచాయతి వీధిలైట్లకు 200 ట్యూబులైటు బల్బులు "40W" సప్లయిచేయుట	రు. 40/-
3	కర్నాలవీధిలో డ్రైను నిర్మించుట	రు. 190/-
4	1972-73 సంవత్సరమునకు చెత్తబండి లాగుటకు ఎద్దును సప్లయిచేయుట	రు. 100/-

యం డి. ఇస్మాయిల్,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

గ్రామపంచాయతీ — ఆత్మకూరు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు, టాక్సు రికవరి ఆఫీసరువారి కార్యాలయము, రంగనాయకులపేట, నెల్లూరు.

వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా గూడూరుగ్రామకాపురస్థులు శ్రీ వసువుశేటి సిద్దయ్యనాయుడుగారి నుండి రావలసిన యిన్‌కంటాక్సు బాకీ రు. 1,87,788 లున్ను మరియు వడ్డీ, ఖర్చులున్ను వసూలుచేయుటకు సదరు వసువుశేటి సిద్దయ్యనాయుడుగారి స్వాధీనానుభవములోనున్న యీ దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తులు గూడూరు గ్రామంలో తాలూకాఫీసువద్ద 10-2-72 తేది ఉదయం 11-30 గంటలకు ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సత్యనారాయణమూర్తిగారిచే బహిరంగముగా వేలం వేయబడును.

— షెడ్యూలు —

1. నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరు మునిసిపాలిటి తూర్పు గూడూరు 12-వ వార్డులోనున్న ఎసెస్‌మెంటు నెం. 4915 గల నివాసగృహము, ప్లింత్ ఏరియా 100.44 చ. మీ. (15 అంకణములు) మొత్తం స్థలం 455.33 చ. మీ (68 అంకణములు).

2. 1వ ఐటమునానుకొనియున్న ఎసెస్‌మెంటు నెం. 420 గల 646 చ. మీ. (96½ అంకణములు) ఖాళీస్థలం.

3. గూడూరు మునిసిపాలిటీ తూర్పుగూడూరులో 9వ వార్డులోనున్న 136 నెంబరుగల యిల్లు (పాత నెంబరు 72), ఎసెస్‌మెంటు నెంబరు 4903. మొత్తం స్థలం షుమారు 53-56 చ. మీ. (8 అంకణములు) అందలి యిల్లు.

ఎ. ఎ. కృష్ణారావు,
టాక్సు రికవరి ఆఫీసరు, నెల్లూరు, 23-12-71.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు, టాక్సు రికవరి ఆఫీసరువారి కార్యాలయము, రంగనాయకులపేట - నెల్లూరు.

వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరు గ్రామకాపురస్థులు శేటు శ్రీ కె. రత్నం మొదలియార్‌గారినుండి రావలసిన ఇన్‌కంటాక్సు బాకీ రూ. 29,837 లున్ను మరియు వడ్డియున్ను ఖర్చులున్ను వసూలుచేయుటకు సదరు శేటు శ్రీ రత్నంమొదలియార్ యొక్క కుమారుడు మరియు వారసుడు అయిన శ్రీ కె. రాధాకృష్ణ మొదలియార్ స్వాధీన అనుభవములలోనున్న యీ దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తి గూడూరు గ్రామంలో తాలూకాఫీసు వద్ద 10-2-1972 తేదిన ఉదయం 11గంటలకు ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సత్యనారాయణమూర్తిగారిచే బహిరంగముగా వేలం వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరు మునిసిపాలిటీలోని పడమర గూడూరు నరసింహారావుపేటలోనున్న 2వ వార్డు నె 165 రు గల మిద్దెయిల్లు, మునిసిపల్ ఎసెస్‌మెంటు నె 604 రు, అర్ధసంవత్సరంపన్ను రూ. 85-65 లు.

ఎ. ఎ. కృష్ణారావు,
టాక్సు రికవరి ఆఫీసరు - నెల్లూరు 23-12-71.

చేనేతవారల అభిమాన నూలు

"లక్ష్మి గణపతి"

100 వ నెంబరు ఈజిప్షియన్ గిజా కూంబ్డ్
80 వ నెంబరు ఈజిప్షియన్ సెమీ కూంబ్డ్
60 వ నెంబరు సూడాన్ స్పెషల్ కార్డెడ్ నూలు
చిలపలు మరియు కోన్సులలో లభించును.

త్వరలో 120వ నెంబరు గీజా కూంబ్డ్ నూలు తయారగును.

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత సహకారసంఘములకు ప్రత్యేక తగ్గింపు ధర యివ్వబడును. వివరములకు క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.

నెల్లూరు
కో-ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్ లిమిటెడ్,
P. B. No. 55 నెల్లూరు (ఆం. ప్ర.)
ఫోను: 588 గ్రామ్సు: "NELCOSPIN"

పల్లెల వార్తావళి

(5వ పేజీకొరవ)

మిల్క్‌స్కీము మేనేజరు శ్రీ ఎం. సి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, సొసైటీ ద్వారా పాలసేకరణ జరగడం అపూర్వమని, ఆదర్శప్రాయమని అభినందించారు. పాలసేకరణకు 20 మందితో సొసైటీ ఏర్పడిందట; దీనికి చీఫ్ ప్రమోటరు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పోలంరెడ్డి చెందురామరెడ్డి అట. ఈ 20 మంది సభ్యులకు బర్రెలు, మేత కొనుగోలు చేసేందుకు సిండికేట్ బ్యాంకు 20 వేల రూపాయలు అప్పు కూడా ఇవ్వనున్నదట.

● కావలి - కొండాపురం రూట్‌లో రెండో బస్సు వేయబడినందుకు శ్రీ వి. వి. రమణయ్య (ఆదిమూర్తిపురం) ప్రజల సంతోషాన్ని తెల్పుతూ, రూట్‌ను ప్రసాదించిన ఆర్. టి. ఓ. వగైరాలకు కృతజ్ఞత వెల్లడిస్తున్నారు.

● డాక్టర్ దొడ్ల పీరాస్వామి (ఎం. బి., బి. ఎస్.) బింబమూరులో తన నర్సింగ్ హోమ్ ప్రారంభిస్తూ 22 తేది దక్కని అల్పాహార విందుకూడా చేశారు.

● ఉదయగిరి తాలూకా దాసలకొండ సమీపం గోళ్ళవారిపల్లెలోగత 16 తేది అగ్నిప్రమాదం సంభవించి 25 ఇండ్లు కాలిపోయాయట. 20 వేల రూపాయల నష్టమట. తిండి, నీడలేక అగచాట్లు పడుతున్న ఈ ప్రజలకు సహాయం అర్థిస్తున్నాడు సి. వి. ఎన్. మూర్తి.

● విద్యాసాగర్ కళాశాల ఆంధ్ర సారస్వత సంఘం అధ్వర్యంలో డాక్టరు పింగళి

కుల్లూరుదాత కాలధర్మం

కుల్లూరు పంచాయతీ అధ్యక్షుడుగా 35 ఏళ్ళు అవిచ్ఛిన్నంగావుండిన ప్రజారంజకుడు శ్రీ లక్కాకుల చెంచయ్య గత 21 తేది కాలధర్మం చెందారు. ఈయన గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు, త్యాగం చేశారు. హైస్కూలు దాత శ్రీ చెంచయ్య. పశువులఆస్పత్రికూడా కట్టించారు. కుల్లూరు పంపింగు స్కీమును సాధించినవ్యక్తి. తూర్పుగోదావరి జిల్లా నరేంద్రపురం గ్రామంలో ఒక ఆస్పత్రిని నిర్మించి ఇచ్చారు. ఇంతటి మాన్యుడైన శ్రీ చెంచయ్య మరణం గ్రామస్థులను దుఃఖసాగరంలో ముంచింది. ప్రస్తుత కుల్లూరు పంచాయతీ అధ్యక్షుడు వీరి కుమారుడే.

లక్ష్మీకాంతం సంతాపసభ జరిగింది. శ్రీ బాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీయుతులు వై. వెంకటేశ్వర్లు, జి. సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తిశాస్త్రి, ప్రభృతులు అపారమైన పింగళి సాహిత్య సేవను ప్రస్తుతిస్తు మాట్లాడారు. శ్రీ వేణుగోపాలరెడ్డి స్వాగత వచనాలు పలుకగా, చివరన కుమారి ఎన్. నిర్మల వందన సమర్పణం చేసింది.

—

వాకాడు సంస్థలు

(5వ పేజీకొరవ)

ర్యంలో వ్రాసినపద్యంగా వుంటుంది ఇది. ఉండేల అందరి కవులవంటి వాడుకాదు పొగడ్త కవిత్వానికు ఆయన విముఖుడు. కవియైన ఉండేలను ఇంజనీరింగు చదువుకు పురికొల్పింది ఆయన ఆత్మాభిమానం. కవిగా అభిమానంతో స్వతంత్రంగా బ్రతికే అవకాశం లేదని; కొలువుతో, నూటపదార్లతో భత్రాజుకావడంఅగౌరవమని ఆయన అభిప్రాయం. తన కవిత్వం స్వంతంగా బ్రతకగలగాలని, పెరగగలగాలని ఆయన అభిలాష. తమ రచనలకు తామే పుస్తకరూపం ఇచ్చుకోగలగాలని ఆయన అభిప్రాయం. అందువల్లనే తాను ఇంజనీరింగు చదివానని ఆయనన్నాడు. ఇది ఎందుకు చెప్పవల్సొచ్చిందంటే, బాలకృష్ణారెడ్డిగారిని గూర్చి ప్రశంసాపూర్వకంగా మాలకొండారెడ్డి ఒకపద్యం వ్రాశాడంటే, అది హృదయగతమైందేకాని, పొగడ్తకోసం వ్రాసిందికాదు.

మాలకొండారెడ్డిగారు మొన్న నెల్లూరుకు వచ్చివుండి వాకాడుకు పోయాడట. బాలకృష్ణారెడ్డిగారు, జనార్దన రెడ్డి గారు వూళ్లోలేరు. ఆ సంస్థలన్నిటిని చూచాడట. హాస్టల్‌లో పిల్లలకు అన్నం వడ్డించడం వగైరాలన్నీ చూచాడట. ముగ్ధుడైపోయినట్లున్నాడు. తిరిగివచ్చినతర్వాత ఆ సంస్థలన గూర్చి మాతో చాలగొప్పగాచెప్పాడు. ఆహ్వానంమీద పోయినవాడుకాదు. శాసనసభలోను, శాసనమండలిలోను తరచు వస్తుండినవిమర్శలను చదివినప్పుడు,తాను స్వయంగా చూడాలనుకున్నాడట; ఆ సంస్థలన గూర్చి స్వయంగా తెలుసుకోవాలనుకున్నాడట. ఆ అవకాశం మొన్న లభించింది. మాలకొండారెడ్డిగారు పేదరికంలో చదువుకొని వృద్ధికి వచ్చినవాడు. అందువల్ల పేద విద్యార్థులన్నా, పేద విద్యార్థులకు సహాయపడుతున్న సంస్థలన్నా వల్లమాలిన అభిమానం. అందువల్లనే కాబోలు వాకాడు సంస్థలు, అక్కడ జరుగుతున్న సేవ ఆయన హృదయానికి హత్తుకున్నట్లున్నాయి; ఆ సంస్థలమీద విమర్శలు, వ్యతిరేక ప్రచారాలు అన్యాయం అన్నాడు ఉండేల. గురజాడవంటి మహాకవి కూడా "స్వంత లాభం కొంత మానుక పొరుగువానికి తోడుపడవోయ్" అన్నాడని, ఆ దృష్టితోచూచినప్పుడు వాకాడులో అంతకుమించి సేవజరుగుతున్నదని, ఆవిధంగా ఎక్కడాజరగదని పరవశంతో వెలిబుచ్చాడు.

ఉండేల తన ఇటీవలగేయాలను, పద్యాలను పుస్తకంగా ప్రచురించాలనుకున్నారు. ఇద్దరుముగ్గురు మిత్రులువాటిని అచ్చువేసి, అంకితం తీసుకొనుటకు అయన్ను వొత్తిడి చేస్తున్నట్లుంది. అందులో ఒకమిత్రునికి అంకితమిచ్చే వుద్దేశ్యం ఉండేలకు వుండినట్లుంది. వాకాడుసంస్థలనుచూచినతర్వాత ఆయన అభిప్రాయంలో మార్పువచ్చింది. తనఖర్చుతోనేఅచ్చువేసి, అఖండకావ్యాన్ని అనుపమాన దీనజన సేవచేస్తున్న శ్రీ బాలకృష్ణారెడ్డిగారికి అంకితమివ్వాలనిపిస్తున్నదని మాలకొండారెడ్డి మాతో అన్నాడు.

ఈవిషయాన్ని ఇంతగా ఎందుకు చెప్పవలసివచ్చిందంటే బాలకృష్ణారెడ్డినికాని, ఆసంస్థలనుకాని పొగడడానికి కాదు; కొత్తవారిలో, రాగద్వేషాలు లేనివారిలో, వాకాడు సంస్థలను చూచినప్పుడు ఎంతటి సదభిప్రాయం ఏర్పడుతుందో ఉండేల సాక్ష్యం తార్కాణంఅని చెప్పడానికే!

—

రైతులోకం

(4 వ పేజీకొరవ)

కోయంబత్తూరులోని వ్యవసాయ కళాశాల ఉద్యానకృషి విభాగములో జరిపిన పరిశోధనలో రోబస్టారకం అరటిగెలను 48 గంటలలో మగ్గపెట్టగలిగారు. సాధారణముగా రోబస్టారకం అరటిగెల మగ్గటకు ఒకటి నుండి రెండు వారాలు పట్టుతుంది. కాని, ఇథరెల్‌వాయువుద్వారా 48 గంటలలోనే ఇవి మగ్గాయి.

ఒక లీటరులో 200 మిల్లీలీటర్ల 5000 పి పి ఎమ్ ఇథరెల్ ద్రావణమునుపోసి, దానిలో 5 గ్రాముల సోడియమ్ హైడ్రాక్సైడ్ గుళికలనువేశారు. పై లీకరును గాలి చొరని అరలోవుంచి దానిచుట్టూ రోబస్టా అరటిగెలలను ఉంచారు. ఇవి 48 గంటలలో మగ్గాయి. కొన్ని మెత్తగాను, కొన్ని గట్టిగాను వుండకుండా అన్నిపళ్లూ ఒకే మాదిరిగా మగ్గాయి. మామూలుగా పండించిన పళ్లకంటే ఈ అరటిపళ్లు ఎంతో ఆకర్షణీయముగా వున్నాయి. ఇవి మెరుస్తూ బంగారు పసిమి రంగులో వున్నాయి. మామూలు పద్ధతిలో మగ్గవేసిన పళ్లకంటె ఇవి ఎక్కువ రుచిగాను, తియ్యగాను వున్నాయి ఇథరెల్ వాయువుతో మగ్గిన పళ్ళసువాసన ఎంతో బాగుంది.

1000 పళ్ళను మగ్గించడానికి కావలసిన ఇథరెల్ ఖరీదు రూ 1-50 కి మించదు. అనగా 100 పళ్లకు 15 పైసలు మాత్రమే అవుతుంది. ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న ఇథరెల్ త్వరలో మనదేశములో ఉత్పత్తి చేయబడుతుంది. అప్పుడు మరింత చౌకగా ఇది లభించగలదు. పై పరిశోధనకు కావలసిన ఇథరెల్‌ను ఆగ్రోమోర్ లిమిటెడ్, బెంగుళూరు వారు సరఫరా చేశారు.

—

పంచాంగం

ప్రాముఖ్య ముహూర్త తేదీలు

72 ఫిబ్రవరి 16 తేది మొదలు మార్చి 5 తేదీలోగా ఫాల్గుణ సితాసిత పక్షం. ఫిబ్రవరి 18, 19, 23, 24, 25; మార్చి 1, 2, 3, 4, 5 తేదీలలో గృహారంభ, గృహప్రవేశ, దేవాలయారంభ, దేవతా ప్రతిష్ఠ, ఉపనయన, వైవాహిక ముహూర్తాదులు గ్రాహ్యము.

జగల్లగ్నము

72 జనవరి 31 తేది మొదలు, 72 మార్చి వరకు కుజుడు మేష జగల్లగ్నమున సంచారముచే, జగత్ క్రోధాగ్నిజ్వాలాపూరితమై యుండగలదు.

ఫిబ్రవరి తిథులు

5 శని	షష్టి	రా. 11-08 గం వ.
6 ఆది	సప్తమి	రా. 1-05 ,,
7 సోమ	అష్టమి	రా. 2-59 ,,
8 మంగళ	నవమి	తె. 4-42 ,,
9 బుధ	దశమి	తె. 6-09 ,,
10 గురు	ఏకాదశి	పూర్తి
11 శుక్ర	ఏకాదశి	ఉ. 7-06 గం వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

—

కర్నూలు ప్రి॥ డి॥ము॥ కోర్టులో

O. S. No. 385 of 71

జంగం చిన్నశంకరయ్య —వాది.
జంగం పరమేశ్వరయ్య —ప్రతివాది.

నోటీసు: ఈ నెంబరులోని వాది ప్రతివాది పైన ప్రాంసరీనోటు అసలు, వడ్డి వెరసి రూ. 4660 లు రాబట్టుకొను నిమిత్తము పై దావా దాఖలుచేసినారు. ప్రతివాది అయిన నీవు ఆక్షేపణవున్నయెడల 17-2-72 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెల్పుకొనవలయును. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుపడమైనది.

—వి. నారాయణ, వాది అడ్వకేటు.

విజయనగరం డి.ము. కోర్టులో

O. S. No. 291 of 71

The Vizianagaram Municipality —Plaintiff.
K. Kondraju —Defendant.

To.
కొచ్చర్లపాటి కొండరాజు, అనకాపల్లి.

వ్యయంబు పరిహారం నిమిత్తం వాది నీపైన దావా దాఖలు చేసియున్నాడు. దీని యందుకు నీకుగల ఆక్షేపణలు పైకోర్టువారి యెదుట పగలు 11 గంటలకు 16-2-72 తేది హాజరై మనవి చేసుకోవలెను. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా ప్రకటన చేయడమైనది.

—కూరెళ్ల వెంకటశాస్త్రి, అడ్వకేటు.

ప్రశ్నోత్తరావళి

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి.
కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాస్-17

కె. వెంకటేశ్వర్లు నెల్లూరు
ప్ర: 'శ్రీకృష్ణసత్య'లో సుశీలపాట ఒక్కటైనా లేకపోవడానికి కారణం?
జ: ఆ సమయంలో సుశీల సింగపూర్‌లో; అందువల్ల పాడడం మానేసింది.

యం. భీమశంకరం గుంటూరు
ప్ర: 'దీపావళి' చిత్రంలో జూ దేవి సత్యభామగా జన్మించినట్టు చూపారు. 'శ్రీకృష్ణసత్య'లో చంద్రసేన సత్యగా జన్మిస్తుంది. ఈ రెంటిలో యేదిసత్యం?
జ: మనం అనుకోవడంలోవుంది. భూదేవి చంద్రసేనగాపుట్టి, తర్వాత సత్య అయిందని అనుకొంటేసరి! మన చిత్రాలు చూస్తుంటే పురాణాలమీద గౌరవం పోతూంది.

ఎ. పెంచలురెడ్డి ఆత్మకూరు
ప్ర: 'బుల్లెమ్మ-బుల్లోడు'లో చలం, విజయనిర్మల చెట్టుకింద వున్నట్టు పత్రికల్లో బొమ్మవేశారు; కాని ఆ దృశ్యం సినిమాలో లేదే?
జ: చిత్రం పొడుగు యెక్కువైనందున ఆ దృశ్యం తీసేశారు.

శ్రీనివాసులు సౌత్ మోపూరు
ప్ర: 'పాండవుల బాల్యకథ' యేమైంది?
జ: దాని విడుదల సంగతి ఎవరూ చెప్పరు. కాని దాదాపు ఆ దే క థ ను 'బాల భారతం' పేరుతో తీస్తున్నారు.

కె. కృష్ణయ్య ఇనమడుగు
ప్ర: 'జగత్ జెంత్రీలు'లో వాణిశ్రీ అక్కగా నటించిందెవరు?
జ: రేణుక; కొత్త అమ్మాయి.

బులెట్ నెల్లూరు
ప్ర: ఫిలిమ్‌ఫేర్ పత్రికలో రామారావు 'శ్రీకృష్ణసత్య'కు 3 కోట్లు ఖర్చుపెట్టాడని వ్రాశారు. అంత పెద్ద పత్రికకూడా యింత బోగస్‌వార్త నెలవేసింది?
జ: అలాంటి వార్తలకు ఎప్పుడూ పెద్ద పత్రికలే పేమస్!

హేమశ్రీ కావలి
ప్ర: మా అభిమాన సంగీత దర్శకుడు ఆదినారాయణరావు వినిపించే సంగీతం అంతా నౌషద్ కాపీ; ఔనా?
జ: వందిని తీసుకోడమూ తప్పే!



నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రెసిడెంటు, ఎరువుల వ్యాపారి శ్రీ అరిగెల సుబ్బరామయ్య కుమార్తె సౌభాగ్యవతి ఝాన్సీ రాణి; శ్రీ బి. రాధాకృష్ణమూర్తి సోదరుడు శ్రీ రమాపతి.

వీరి వివాహం జనవరి 21 తేది నెల్లూరులో జరిగింది.

టి. సురేంద్ర గూడూరు
ప్ర: 'దసరాబుల్లోడు' హైదరాబాద్‌లో ఆడింది 200 రోజులే ఐనా సంవత్సరమని ప్రకటించారు!
జ: హైదరాబాద్‌లో శాంతి థియేటర్నుంచి యింకో థియేటరుకు మారి, ఆడింది.

డి. శ్రీనివాసులురెడ్డి మైపాడు
ప్ర: త్వరలో విడుదలయ్యే రామారావు నటించిన చిత్రాలేవి?
జ: శ్రీకృష్ణాంజనేయయుద్ధం, దేశోద్ధారకుడు.

ఇ. వెంకటేశ్వర ప్రసాద్ అమనిచిరువెళ్ళ
ప్ర: 'పీదలపాట్లు' పాతచిత్రం కథేనా లేక క్రొత్తదా?
జ: పాతకథే.

అమీర్‌జాన్ విద్యానగర్
ప్ర: 'వచ్చినసంసారం'లో వాణిశ్రీకి భర్త ఎడబాటు తర్వాత బిడ్డ పుట్టాడు. అదెలా సంభవం?
జ: ఎడబాటుకు ముందే గర్భవతి.

లీల, నిర్మల గుంటూరు
ప్ర: కృష్ణ, బి. సరోజాదేవి నాయికా నాయకులుగా నటిస్తున్నారా?
జ: చిరంజీవి చిత్రవారి రంగుల చిత్రంలో.

దశరథరామరెడ్డి బుడమగుంట
ప్ర: చిత్రకల్పన వారు 'బుద్ధిమంతుడు'తో చిత్ర నిర్మాణం మానుకొన్నారా?
జ: లేదు. కంపెనీ పేరుమార్చి 'సంపూర్ణ రామాయణం' తీస్తున్నారు.

ఎస్. కె. మస్తాన్ మైపాడు
ప్ర: 'బుద్ధిమంతుడు'లో నాగేశ్వరరావు దేవుడి నగలుపోతే, నేనే నిజమైన భక్తుణ్ణయితే పోయిన నగలు దొరకాలంటాడు. నగల ఆచూకీ తెలియదు. అంటే ఆయన నిజమైన భక్తుడుకాదనా? భక్తుడు కాకపోతే భగవంతుడు ప్రత్యక్షమై, ఫలహారాలు ఎలా స్వీకరిస్తాడు!
జ: ప్రత్యక్షమైనాడని ఆ భక్తుడు భ్రమిస్తాడు. అంతే!

ఎస్. కృష్ణప్రసాద్ బుల్లూరు
ప్ర: కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజుల్లో ఎవరుఎక్కువ చిత్రాల్లో నటిస్తున్నారు?
జ: కృష్ణ, శోభన్‌బాబు వచ్చినవి వద్దంటున్నారు.

ఎన్. మురళీకృష్ణ వెంకటగిరి
ప్ర: రవీంద్రఆర్ట్ పిక్చర్సువారి చిత్రంలో కృష్ణను తీసేసి, రామకృష్ణను బుక్ చేసికోడానికి కారణం?
జ: కృష్ణకు లౌక్యం తెలియక పోవడం.

భానుమూర్తి గునుపాడు
ప్ర: 'శ్రీకృష్ణసత్య'లో పాతాళ లంకేశ్వరుని భవనంలో ఇసుక పోసివుంటారు. రాజభవనాల్లో యిసుక పోస్తారా?
జ: పాతాళం గృహ నిర్మాణ పథకం ప్రారంభించ లేదేమో!

పి. నారాయణ జయంపు
ప్ర: దేవదాసు, పాతాళభైరవిలాంటి చిత్రాలనుచూచిన ప్రేక్షకుడు బస్తీబుల్ బుల్, మహాబలుడు, బంగారుపిచిక, బస్తీలో భూతం లాంటి చిత్రాలు చూసి ఏమనుకొంటాడు?
జ: అయ్యో తెలుగుసినిమా! నీకెంతటి దుర్గతి అనుకుంటాడు.

పి. లక్ష్మి యల్లాయపాళెం
ప్ర: చిత్రాల్లో క్లబ్ నృత్యాలపై మీ అభిప్రాయం?
జ: వాటివల్ల ఒకప్పుడు ప్రేక్షకులు ఆకర్షింపబడేవారు; యిప్పుడులేదు.

ఎం. రామప్ప యన్.ఆర్. పల్లె
ప్ర: రమణారెడ్డి యిటీవల చిత్రాల్లో కన్పించడం లేదెందువల్ల?
జ: కొత్తనీరువచ్చి పాతనీటిని కొట్టేస్తుంది. పైగా ఆయన ఆరోగ్యమూ అప్పుడప్పుడూ దెబ్బతింటూంది.

యం. సుగుణానిధి వల్లమేడు
ప్ర: 'శ్రీకృష్ణసత్య' రసమయంగా వుందని గిడ్డలూరు గోపాలరావు సమీక్షించారు; తర్వాతివారం మీరు యేమంతమూ పరిపక్వంగా లేదన్నారు. దీన్నిబట్టి మీరు నాగేశ్వరరావు అభిమానులని తేల్తాంది. మీలాటి పత్రికలవాళ్ళే అంత పక్షపాతంగావుంటే యెలా?
జ: గోపాలరావుగారు ఆయన అభిప్రాయం వ్రాశారు; నేను నా అభిప్రాయం వ్రాశాను. ఇందులో పక్షపాతం ప్రశ్నే లేదు. ఆంధ్రదేశంనుండి వస్తున్న వార్తలనుబట్టి నా అంచనా తప్పుకాదని తెలుస్తూంది.

ఖాజాఖాదర్ ఖాన్ నెల్లూరు
ప్ర: 'బుల్లెమ్మ-బుల్లోడు'లో విజయలలిత మోటార్‌సైకిల్ పైరును పక్కపిన్నీసుతో గుచ్చి పంక్చర్ చేస్తుంది. ఇది లోపమేకదా?
జ: అసందర్భంగానేవుంది.

టి. సి. రావు నెల్లూరు
ప్ర: దర్శక నిర్మాత ఛాయాగ్రాహకుడు జానకిరామ్ 'ఏడుదాటి చెప్పు తనుల బెట్టు' అనేచిత్రం తెలుగులో నిర్మిస్తున్నాడట; హీరో హీరోయిన్లెవరు?
జ: కృష్ణ, విజయనిర్మల అని తెలిసింది.

పి. రాజబాబు నెల్లూరు
ప్ర: హరనాథ్ అడ్రసు తెల్పుతారా?
జ: 10 సింగార ముదలివీధి, మద్రాసు 17.

కె. వెంకటరామయ్య నాయుడుపేట
ప్ర: ఉం. యస్. రెడ్డి రామారావుతో 'శ్రీకృష్ణవిజయం' తీసి విజయం పొందలేక పోయినట్లే, విశలాదార్య నాగేశ్వరరావుతో 'పీదలపాట్లు' తీసి ఆ పాట్లలో పడ్తాడా?
జ: వస్తూందిగా చూద్దాం!

బి. దయాకరరెడ్డి బుచ్చి
ప్ర: పద్మనాభం 'మిడతంభొట్లు' కలెక్షన్సులో తమిళనాడు పీదలనిధికి విరాళమిద్చాడు. చలం 'బుల్లెమ్మ-బుల్లోడు' విడుదల రోజుమార్నింగ్ షో వసూళ్ల రక్షణనిధికిచ్చాడు. నా దేశం, నా ప్రజలు అని వుపన్యాసాలిస్తూ, వాడ వాడలా తిరిగి డబ్బుదండి ప్రజల డబ్బు దానంచేసే రామారావు 'శ్రీకృష్ణసత్య' వసూళ్ళలో కొంతైనా రక్షణనిధికివ్వ కూడదా?
జ: ఆయన సొంతంగా పదహారువేలరూపాయలపైచిలుకు యిచ్చాడు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

గుంటూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
O. S. 827 of 70 E.P. 303 of 71

దూళిపాళ శ్రీరామసోమయాజి —వాది
(1) కోనూరి సత్యం సాకిని పాత గుంటూరు —ప్రతివాది

ఈ నె బరు 1-వ ప్రతివాది తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టువారిచే 11-2-72 తేదీ॥గలు 11 గంటలకు వేలంవేయబడును గాన కావలసినవారువచ్చి పాటలుపెట్టుకొని పాడుకో వచ్చునని యిందుమూలముగా తెలుపడమైనది.

-: షెడ్యూలు :-

గుంటూరు డి॥ గుంటూరు సబ్ డి॥ లో చేరిన పాతగుంటూరు గ్రామంలోని 1-వ ప్రతివాది తాలూకు వేలంకావలసిన స్థిరాస్తి వివరం: గుంటూరు మునిసిపల్ యిలాకా కరణంగారితోట పాతవార్డు నె 7 రు, కొత్త వార్డు నె 16 రు బ్లాకు నె 7 రు టవున్ సర్వే నె 617 రు, విస్తీర్ణం య 2-13626 చ. అ. మిద్దెమాలె దాబాయింటికి హద్దులు: [తూ] కోనూరి భూషయ్య వగయిరాలు 61 అ. [ద] నవరం గుర్వయ్యగారి ఇంటి స్థలం హద్దు: అ 42-6 అం [ప] రోడ్డు హద్దు: 65 అ. [ఉ] మురకొండ నాగరత్నమ్మగారి స్థలంహద్దు 45 అ. ఈమధ్యస్థమైన చతురం అ 306-9 అం = 255-86 చదరపు మీటర్లు యిందులో $8\frac{1}{4}$ దాబా రెండుగదులు దాబాయున్నూ, వెనుక వంచ, కలప కప్పు, తలుపులు, ద్వారబంధములతోసహా యావద్విశిష్ట సామానుసహా షరారు కిమ్మతు రూ. 10,000 లు, అమీనాగారి కిమ్మతు: రూ. 11,000 లు. వేలంవాయిదా 11-2-72.

—కాట్రపాటి లక్ష్మీనరసింహం.
వాదితరపు అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 585/71

యద్దనపూడి వెంకటసుబ్బయ్య —వాది.
లెక్కల పిచ్చిరెడ్డి —ప్రతివాది.

ఈ నెంబరువాదులు ప్రతివాదిమీద చేసియుండు దావాలో ప్రతివాదికి నోటీసు నిమిత్తం 16-2-72 తేదికి వాయిదా వేసియున్నది. ఇందువిషయమై ప్రతివాదికిగల ఆక్షేపణలు పైతేదిన ఉదయం 10గంటలకు కోర్టులో తెలుపుకోవలయును.

—చుండి విశ్వనాథం,
వాది వకీలు.

దరిశి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 10/68 ఇ. పి. నెం. 8/71
షేకు యూసామియ్యా —వాది.
షేకు అబ్దుల్ సత్తారు —ప్రతివాది.

ఈ నెంబరున ప్రతివాది తాలూకు యిందు క్రిందవివరించిన షెడ్యూలుదాఖలా స్థిరాస్తి 22-2-72 తేది పై కోర్టువారి యెదుట బహిరంగముగా వేలం జరుగును గనుక పాటదార్లు వచ్చి పాడుకొనవలెను.

యీలం షెడ్యూలు: దరిశి స. డి పీర వెంకటాపురం అగ్రహారంలో ప్రతివాదికి హక్కుగల [తూ] రైల్వేవాండ్లు వదలిన బందిరస్తా [ద] ప్రతివాది తాలూకు స్వంత ప్రహారీగోడ [ప] పి. అంతోని మిద్దెగోడ [ఉ] ప్రతివాది తాలూకు ప్రహారీగోడ మిద్దెగోడ కొంతవరకు యం. అబిబ్ బెన్ను కన్నూ ప్రతివాదికిన్నివున్న జాయింటు మిద్దెగోడ కొంతవరకు సదరు అబిబ్ బెజా స్వంత మట్టిగోడ కొంతవరకు పి. అంతోని తాలూకు మిద్దెగోడ యీ హద్దులలోగా యుండే 494 చతుర గజముల స్థలమున్నూ యిందులోని రెండు నిట్టారుల పూరియిల్లు వకటి 6 అంకణముల మట్టిమిద్దె తలుపులు 6 ద్వారబంధనములు 6 కిటికీలు, అలమరలు, దూలములు పైకప్పు అడుగు స్థలం, సర్కారుపాట: రూ. 2000 యీలం 22-2-72, ఫర్దర్ హియరింగు: 1-3-72 తేది.

—శేగు బాలయ్య, అడ్వకేటు.

రంగజ్యోతి

సచిత్ర మాసపత్రిక
ఎడిటర్:
డాక్టర్ చంద్రశేఖరం
మొదటి సంచిక:
10-2 72 తేదిన విడుదల.

ఆలోచనలు రేకెత్తిస్తూ వినోదాన్నికలిగించే ఇటువంటి పత్రిక వేరేలేదని మీరే అంటారు. ఆలస్యంచేయక వెంటనే చందాదార్లుగా చేరండి. సంవత్సరం చందా: 10 రూపాయలుమాత్రమే. ఏజంట్లకు 25% కమిషన్.

అడ్రసు:
5, సీతమ్మరోడ్డు,
మద్రాసు-18.

ప్రకటన

నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట లేటు వేమూరు దశరథరామయ్యగారి (H. S. No. 5/401) స్థిరచరాస్తులమీద విలాటి బాకీలు, అడుమానాలు, లావాదేవీలు వగైరాలు ఏమీలేవు. సదరు ఆస్తులపైన విలాటి లావాదేవీలు, బాకీలు, అడుమానాలు వగైరాలు ఎవరైనను ఏర్పరచిన సదరువారికి తగిన సివిల్, క్రిమినల్ చర్యలకు అగు ఖర్చులకు వారే బాధ్యులగుదురని తెలుపుచున్నాము.

ఇట్లు,
వేమూరు రామమూర్తి,
వేమూరు సుబ్రహ్మణ్యం
నెల్లూరు 31-1-72

తెనాలి డి॥ ము॥ కోర్టులో
O. S. 281 of 70 E. P. 261 of 71

రావు గోపాలం —డిక్రీహోల్డరు.
1. తుమ్మపూడి సుబ్బారావు 2. యీ. వెంకయ్య 3. యీ. శివయ్య 2, 3, మైనర్లయినందున గార్డియను తండ్రి 1St. జె. డి. ఆర్. —జెడ్జిమెంటు డెట్టరు.

జెడ్జిమెంటుడెట్టర్ల తాలూకు జప్తుఅయి వేలంకావలసిన స్థిరాస్తి వివరం:

గుంటూరు డి॥ దుగ్గిరాల సబు డి॥ యిలాకా యీమని గ్రామంలోని డి. నెం. 470-2-బి య 2-04 ట్లలో య 0-52 ట్ల శేరీ మాగాణిభూమికి హద్దులు: [తూ] కాళహస్తి నాగభూషణం [ద] సర్కారు పోరంబోకు [ప] మాదిరాజు హనుమంతరావు [ఉ] పంటకాలువ యీ హద్దుల మధ్య య 0-52 ట్ల శేరీ మాగాని. వేలంవాయిదా 14-2-72 తేది. డి. హో. వాల్యుయేషన్: రూ. 2000, అమీనా వాల్యుయేషన్ రూ. 3000.

—యస్. ఆర్. కె. ప్రసాద్,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

గురజాల డి॥ ము॥ కోర్టులో
O S. 20 of 70 E. P. 126 of 71

మండెల భూదేవమ్మ —వాది.
అరికట్ల పుల్లారెడ్డి —ప్రతివాది.

ఈ క్రింది షెడ్యూలుదాఖలా స్థిరాస్తి పై కోర్టువారి యెదుట 14 2-72 తేదిన ఉదయం 10 గంటలనుండి వేలం వేయబడును. కావలసినవారు వచ్చి కొనుగోలు చెయ్యవచ్చును. గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా లింగాపురం ఇండికే గ్రామములోని ప్రతివాది తాలూకు జప్తుఅయి వేలం కావలసిన స్థిరాస్తి వివరం: డి. నెం. 792 య 1246-06 ట్లులో [తూ] జమ్మల మడక శివబ్రహ్మయ్య యినాము [ద] మేడం కోటిరెడ్డి భూమి [ప] మూలం రామిరెడ్డి భూమి [ఉ] మేడం కోటిరెడ్డి భూమి యీ హద్దుల మధ్యగల య 6-00 లు సర్కారుపాట రూ. 3600 లు.

—వి. సత్యనారాయణ, అడ్వకేటు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

O. S. 326 of 65 E. P. 193 of 71

గు దవరపు సుబ్బారాయుడు—డి. హో. పోతినేని రామయ్య వగైరా—జె డి లు

డి. హో. తరపున జె డి. ఆర్. లు తాలూకు వేలంకావలసిన స్థిరాస్థి వివరం:

ఒంగోలు తాలూకా చింతమానంపాడు సబురిజిష్ట్రారు మైనంపాడు గ్రామంతాలూకు టి. డి. నెం. 469, సర్వే నెం. 41/2 ఎ 10-18 ట్లులో ఎ 1-56 ట్లు మెట్ట భూమికి హద్దులు: [తూ] పోతినేని తాతయ్య భూమి [ద] పోతినేని యల్లమంద కుమారుడు సుబ్బారావు భూమి [ప] హూదాల బసవయ్య కుమారుడు రామయ్య కొంతవరకు, హూదాల నర్సయ్య కుమారుడు రామయ్య కొంతవరకు [ఉ] డొక్కా రామయ్య యీ హద్దులలోని ఎ 1-56 ట్లు లేక 63 పిర్లు. 11¼ ఎ మీ, డి హో. క్రయం రూ. 2000 అమినా కిమ్మతు రూ. 6240 లు. వేలం వాయిదా 13-3-72, పర్దర్ హియరింగు: 20-3-72 తేది.

—నాయని సత్యనారాయణరావు.
వాదితరపు అడ్వకేటు.

విశాఖపట్నం సబ్ జడ్జి కోర్టులో

O. S. 81/68 E. P. 81/71

గరుడా లక్ష్మీనరసయ్యమ్మ —వాది

బయపల్లి రామారావు వగైరా—ప్రతివాదులు

విశాఖపట్టణము మునిసిపాలిటి అల్లిపురము వార్డు, మెయిన్ రోడ్డుకు ఉత్తర దిశను వున్న టువంటిన్ని 47 వ నెంబరు బ్లాకులోచేరి టి.యస్.నెం. 1678 సూర్యాబాగ layoutలో 77 వ నెంబరుప్లాటు అయి 245 చదరపు గజములు విస్తీర్ణం కలిగి, డోరు నెం. 28-15-29 కలిగి 208 మీటర్లుగల డాబాసయితమైనయిల్లు నివేశనము 16-2-72 తేదిన పై కోర్టువారి యెదుట వేలముజరుగును.

—కె. సూర్యారావు, అడ్వకేటు.

రాజాం డి॥ ము॥ కోర్టులో

O. S. 96 of 71 E. P. 118 of 71

సంబాబత్తుల జగన్నాథం—వాది(డి. హో.)

కోటరెడ్డి సాంబమూర్తి -ప్రతివాది(జె.డి.)

ఈ నెంబరు డిక్రీమొత్తం ఖర్చుల కు ప్రతివాది తాలూకు పాలకొండ సబు డి॥ అప్పాపురంగ్రామంలోని టి మెట్ట 0-15ట్లు భూములు వల్లం య 1-31 ట్లు పరిమితిగల మెట్టు య 1-కి రూ. 2000 లు చొప్పున యున్నూ వల్లం య 1-కి రూ. 3000 లు చొప్పునయున్నూ సర్కారు పాటతో 15-2-72 తేదిన పగలు 11 నుండి 5 గంటలకు పైకోర్టువారియెదుట వేలం జరుగును. పాటదారులు ఎవరైనావుంటే సదరు వేలంలో పాడుకోవలెను.

—వై వి. నరసింహమూర్తి,
డి. హో. అడ్వకేటు.



పద్యాలు-గేయాలు

స్వర్ణ బంగాళమా!

శ్రీ బండి నాగరాజు

మానభంగాలు చేయుచు మగతనముగ
మద్దు చెల్లించుకొనెడి యీ పెద్దవారి
నడుమ, నిరుమలు గుడిచిన-చెడిన వడిన-
యెగురుచుదిగుచైన- బాపేరి! యెవరునీవు?

మనసువడి కోరుకొన్న నీ మగబిడ్డ
చెలువు బంధించి, నిర్మించి శిథిలమైన
దిరిగి మిగిలిన ముంగిట్ల చేర్పనట్టి
యెవరి యాశ్వాసమున కట్టు లేర్పడీవు?

మది కలిచి వేయ పోయి, మనసులేని-
ఒడలిపోయిన వారి లోచూపుపడని- జడుల
వజ్జచేసి యీనాటికీపాటు పడిన;
కన్న కడుపిడి యోర్చుకోంగలదే తల్లి!

అల్లాడిపోయిన 'దల్లా' మనసుగూడ
కదలేని మానభంగాలు చూచి
రక్తాక్షరములై ఖురాను వంక్తులు మండె
దేశమే కాష్ఠమై తీరుచూచి
తలలు వాల్చినవి పెన్నలుపై మసీదులు
రాలండు స్వత్వాల రక్తి చూచి
పూడిపోయినవి నభోరేఖలంతు న
మాజు నీనెత్తుటి మడుగు చూచి
దబ్బుతిని క్రక్కు పెద్దల దాబుమీద
దీమ కట్టినదే లేదు చిట్టితల్లి!
మారణాస్త్రాల మదమెక్కి మైలపడిన
వేరగాండ్రకు నీవేమి పెట్టగలవు?

నిన్ను, నిజమైన నిన్నుగా నెన్నుచుండి-
ఒకరితో నేమి? బలపడి యున్నవాడు
వేర సారాల నిన్ను గోచార గలడ!
స్వర్ణబంగాళమా! నీకు స్వస్తి తల్లి!

పింగళి

శ్రీ ముదివర్తి కొండమాచార్య

జనకుండస్తమించె; అనుంగుతల్లి గతించె;
గురుండు జ్ఞానదాత ధరణి విడచె-
ఉన్నవార లరుగ నొక్కొక్కరే, నాకు
కానంబడని వేల్పె కడకు మిగిలె.

అంతటి విద్వత్తి కున
కంతటి కవిచక్రవర్తి కంతటి ధీర
స్వాంతునకు బుసికి మరణము
బంతూశ్కర సహజమగుచు సంప్రాప్తించెన్

కన్నకుమారుల కన్నను
మిన్నగ నిజశిష్యగణము మేలందలంచున్;
పున్నెములరాశి గురుండీక
కన్నులకున్ గానరాడుగా? అకటకటా!

పింగళి సూరన కవివరు
బంగరు వంగడమునందు ప్రభవించి మహో
త్తుంగ ఖ్యాతిం జరించిన
గాంగరుచీ తులితవక్త కనంబడంగదా!

ఎంతో కద్దియ నేర్చిన
వంతుల్కకు పంతులగుచు భాషాదేవిన్
సంతతము గొల్చు లక్ష్మీ
కాంత కవీశ్వరుని మఱవగా తరమగునా?

ఇక్కడ కవిరాజులలో
ఉక్కలుండని, పండితులకు బజ్జయుటంచున్
నిక్కువపుంగీర్తి గైకొనె;
అక్కడ ఇంద్రత్వ మొకండె అతనికి తగున్

సౌందరనంద మహాకృతి
బృందావన మాధవునకు వృషభాచల రా
జ్యందిర ముకుంద పదకమ
లేందింపిరునకు మనస్వికివె జోహారుల్!

శివారెడ్డి పద్యాలు

బట్టేపాటి సుబ్బన్న నిర్యాణము

గర్వమెఱుంగని మానిసి
సర్వజనప్రియుడు పరమసాధువు తృటిలో
యుర్వీతల మెడబాసియు
నిర్వాణపథమ్ముబొందె నేనేమందున్!

కలత చెందెమేను, కంపించె హృదయమ్ము,
రెండువ్రయ్యలయ్యె గుండెకాయ,
మబ్బుగ్రమ్మెకనుల మా బట్టెపాటి సు
బ్బన్న మరణవార్త విన్నమాత్ర!

ఎదురుబడితె కార్లో దిక్కించుకొనెవాడు,
కౌగిలించెవాడు కట్టెబూని,
కలసిపోయెనట్లొ కవికల్పభూజమ్ము
కాసె తనువు మేటి బట్టెపాటి!

పొదగినవారు బోతే
బాధపడాల్సిందిలేదు, బట్టెపాటి మ
ర్యాదకు నీతి నిజాయితి
కాదర్శము మచ్చుతునక అయ్యెనమానా!

వల్లకాడుచేర్చె చెల్లిమాంగల్యాన్ని,
కొల్లగొట్టె పసుపు కుంకుమాన్ని
నిలువుదోపుదోచె నెల్లూరుపట్నాన్ని
కాలయముడు వాడి కడుపుగాల.

నీరుబెట్ట కంట నీ దివ్యభవనమ్ము
పోయె వాడి నీడపువ్వుదోట,
కారుమీదవచ్చి కనిపించుసుబ్బన్న
నేనుగూడవస్త నీలోగలసి.

అప్పులెంతమందొ అరిగారు స్వర్గమ్ము,
ఎంతొమందొ మిత్రులేగినారు
పరమపథము అయ్యొ పాపిష్టి యీనెల్లో
ఫిబ్రవర్లొ వాకబె పీతకలలు!

మంత్రి అచ్యుతరెడ్డి

అరునెలలుదాట్ట అయ్యొ అచ్యుతరెడ్డి
సీటుమీదకొచ్చి పీఠమెక్కి
ఆంధ్రరాష్ట్రమంత్రియై తాను కన్నుమూసె
కాలసర్పమొచ్చి కాటువేసె!

అనుకొదగినవ్యక్తి, ఆంధ్ర మంత్రాంగంలో
వుండదగినవాడు, నిండుకుండ
ఎంతగానొ గాఢ సంతాపమెలిబుచ్చి
నారు తెలుగుప్రజలు వీరిమృతికి.

రాకపోదుచావు రాజాధిరాజైన
పుట్టినోడు తిరిగి పోకపోడు
నీటిమీదబుగ్గ నీ జీవితముబాబు!
దీనమును వదైకు మిడిసిపడకు.

ప్రధాని ట్యూరు

మన్నప్రధాని వీరమాత, రుద్రమదేవి
బయలుదేరు ట్యూరు భద్రకాళి,
అది శుభోదయమ్ము యిది గొప్ప సంక్రాంతి
పర్వదినము తెలుగు ప్రాంతమునకు!

ఎక్కలేనుకొండ తెగ్రాకగాలేను
కదవదాక నేను కదలలేను
తల్లి ఇందిరమ్మ! తవదర్శనము లేను
నోచుకోల అంత నోమునోయల!

అకొ అమె నీకు ఆతిథ్యమేకిస్త,
కుర్చిమంచమేసి కూర్చోబెడత
మాన్యా పుణ్యభూమి మాది లేగనపాడు
యిచట విడిదిచెయ్యి ఇందిరమ్మ!

వారం...వారం

(3 వ పేజీతరువ)

దింది. ఇది నియంతల ధోరణి. దీనిని మా పార్టీ నిరోధిస్తుంది".

ఇంకా వినండి: ప్రజాస్వామికంలో ప్రతిపక్షం ప్రభుత్వాన్ని కంట్రోల్ చేయ డానికి అవసరం. ఆ బెడదను తప్పించు కోడానికి మళ్ళీ అప్పుడే రాష్ట్రశాసన సభ లకు యెన్నికలను ప్రధానమంత్రి ప్రవేశ పెట్టింది. ఈమె చేసేపనులెటువంటివో చూడండి. ధరలు పెరుగుతుంటే అవలే కున్నది. అదివరకే నానాగందరగోళంగా వున్న పబ్లిక్ సెక్టరుకి మరికొన్ని పరి శ్రమలను తీసుకపోతున్నది. ఆర్థిక విధా నాన్ని మార్చుచేయకుండా, నినాదాలను మార్చింది. ఆ నినాదాలన్నీ ఇందిరాగాంధీని స్తోత్రం చేసేవే!

ఇంకా వినండి: స్వయంశక్తిపై ఆధార పడుతుందా ఈ ప్రభుత్వం? గాంధీజీ చెప్పలేదా- "మనకున్నంత ఆదాయంలో మనం గడుపుకోవలెను". ఐతే యంత్రాం గాల ఖర్చులను, మంత్రుల ఖర్చులను విశే షంగా ప్రభుత్వం తగ్గించవలసి వుంటుంది".

ఇంకా వినండి: "ప్రజలను మరచి పోతే ఏ రాజకీయపార్టీ బ్రతక లేదు. లోగడ ప్రజలను మాపార్టీ విస్మరించింది. వారితో కలిసి మా పార్టీ కార్యకర్తలు పనిచేయలేదు. ఇప్పుడా పరిస్థితిని చక్క బడుస్తున్నాము. నేను ప్రజాసముదాయం లోకి వెళ్ళి పనిచేస్తున్నాను కామరాజ్ ఆ పనే చేస్తున్నారు. బూదిలో కలిసిన పార్టీలు సైతం మళ్లీ సజీవం కాగలవు. ఇతర దేశా లలో ఈ విధంగా జరిగింది."

అవును, పాతకాంగ్రెస్‌పార్టీ బుగ్గిలో కలిసినట్టే అయినది. కాని, కామరాజ్ దానికి మళ్లీ తమిళనాడులో ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాడు. సంపూర్ణ కార్మిక-రాజకీయ పోరాటంలో ఆయన పార్టీ ('అభ్యుదయ' అనబడే పార్టీలతో సహా కలిసి) ప్రముఖ పాత్ర వహిస్తున్నది. ఆయన కార్యకర్తలు లేబర్ రంగంలో దిట్టమైన వారున్నందు వలన ఇది జరిగింది.

ఓడిపోగానే, ఇందిరా కాంగ్రెస్‌లోకి దేశంలో అనేకమంది పాతకాంగ్రెస్ మిత్రులు, తొందరపడి వెళ్ళినారు. కామరాజ్ – సుచేతాగారల హెచ్చరి కలు ప్రథమంలో వారికి వినిపించివుంటే, ఎంతో బాగా వుండేది.

ఈనాడు ప్రతిపక్షమే చాల అవసరం. అందులో సందేహంలేదు.

• • •

ప్రతిపక్షాల అవసరం తమిళనాడులో స్పష్టంగా కన్పిస్తున్నది. అధికారంలో తిష్ఠ వేసుకున్న డి. యం. కె. పార్టీ కార్మిక సంఘాలను తన వలుకుబడిలో వుంచుకునే నిమిత్తం చేసిన క్రూరకర్మములను ఎదిరిం చడానికై స్వతంత్ర, పాత కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్టు, మార్క్సిస్టుపార్టీల కార్మిక నాయకులు ఏకమై కృషిచేయవలసి వచ్చింది.

అధికారాన్ని ఈ విషయంలో దుర్విని యోగం చేసింది ప్రథమంలో కాంగ్రెస్ పార్టీ. ఐతే ఎదటివారిని తిట్టింది, కొట్టింది తన ధరాబాను ఆ పార్టీ సాగించలేదు. కాని, రాబోవు దుష్టులకు దారి చూపింది.

ఆ పిమ్మట ప్రతి పార్టీకీ ప్రతి పరిశ్ర మలో ఒక లేబర్ యూనియన్, వాటిని కల్పుకున్న మండల, రాష్ట్ర, కేంద్ర సంఘాలు ఏర్పడినవి. కార్మికరంగం ఛిన్నా భిన్నమైనది.

ఆ రెండు అపసవ్య మార్గాల ఫలితాలు తమిళనాడులో అందరికీ అనుభవానికి వచ్చినవి. పరిపాలనాధికారం చేతిలో వున్నందువలన డి. యం. కె. పార్టీ తన ధాటిని సాగించింది. ఆ ఘోర కలికి తాళ లేక మిగిలిన వీరికలన్నీ ఏకమై సింప్సన్ కంపెనీ రంగాన పోరి, నిల్చినవి.

డి. యం. కె. ప్రభుత్వం కేంద్రాన హెచ్చరిక నందుకుని, రాష్ట్రంలో ఇతర పార్టీల కార్మిక నిర్వాహక కమిటీకి లొంగినా, కంపెనీలోని డి. యం. కె. బృందం ఇతర వర్కర్లకు ప్రాణహాని కలి గించే చర్యలను విరమించలేదు. ప్రభుత్వం ఇందులో కుమ్మక్కయినదా? కాలేదని కరు ణానిధి అంటే ఎవరూ నమ్మడంలేదు.

మన పార్టీల కార్మిక-రాజకీయ సంఘ ర్షణకు పరాకాష్ఠ సింప్సన్ కంపెనీ పరిణామం.

ఇటీవల టెక్నాలజీలో, మేనేజ్‌మెంట్‌లో వచ్చిన మార్పులను బట్టి పూర్వం నడిపి నట్లుగా లేబర్ యూనియన్లను నడపడం సాధ్యంగాదు. సూక్ష్మజ్ఞానం, చేతనాశక్తి, సమస్యల అధ్యయనం అవసరం. అవేశం స్థానే అవగాహన రావలెను. పూర్వం వలె ప్రాథమిక లేక వాణిజ్య సంస్థను నడిపితే ప్రయోజనం శూన్యం. లేబర్ యూనియన్ నిర్వాహణకూ అదే వర్తిస్తుంది.

అన్ని పార్టీలలో మంచి బుద్ధిమంతులు-మేధావులు కొందరు కూడి కొత్త లేబర్ స్థితి గతులను పరిశీలించి, కార్మిక సంఘాల నిర్వాహణకు ఒక నవీనమార్గం చూపవలసి వున్నది.

సింప్సన్ కంపెనీ రంగాన వచ్చిన సహకారాత్మక ఏకత్వం త్వరలో సాకారమై స్థిరపడితే అందరం సంతోషిస్తాం.

లోకవృత్తం

(3 వ పేజీతరువ)

స్వతంత్ర బాంగ్లాదేశ్ ప్రత్యక్షమైనది. ఇక స్వతంత్ర పాకిస్తాన్ రాజ్యం, స్వతంత్ర బలూచీరాజ్యం గాకున్నా ఎక్కువ స్వేచ్ఛ ననుభవించే పాక్ రాష్ట్రాలుగా వుండబోతవి. సింధీలు సైతం ఈ వర ప్రసాదం తప్పదు. పంజాబీలు, ఆ తరు వాత, సరేసరి. పంజాబీ బడాసంపన్నులకు తప్ప మిగిలిన పంజాబీలకందరికీకూడా ఈ పరిణామం సంతోషదాయకంగా వుంటుంది.

మనదేశంలోని ముస్లిములపై ఆ పరి ణామంయొక్క ప్రభావం పడ్డపడకుండా వుంటుందా? నవభారత నిర్మాణంలో వారూ జీవితం కళకళలాడే మార్గాన సంచ రించ బోతారని ఆశింతాం. సంకుచిత భావాలనువీడి, సరియైనత్రోవకే వస్తారను కుందాం. మొన్నటి యుద్ధంలో ఇందిరా గాంధికి ప్రజమిల్లి, అమెకు శ్రద్ధా భక్తులను ప్రదర్శించారు భారతీయ ముస్లిములందరు! బాగానేవుంది. అనేకమంది ముస్లిములు సైన్యంలో వీరమరణం చెందినారు. అదీ ఆదర్శమంటే!

భారతమాతకు ప్రణమిల్లి ముస్లిములు ఈ దేశ ప్రజాజీవనమనే వాహినిలో అంత ర్భాగమై పోవలెను. కలిసిపోతారుగూడా!

• • •

మిగిలిన పాకిస్తాన్‌లో నేగాక రాష్ట్రాల స్వపరిపాలనోద్యమం మనదేశం లోనూ వున్నది. దాని ఫలితంగా కొత్తగా కొన్ని రాష్ట్రాలేర్పడినవి. తమిళనాడును పాలించేవారు ద్రవిడనాడు కోర్కెను రాజాజీ ప్రభావంద్వారా విడనాడి, రాష్ట్రీయస్వయం పాలనను ఒక ఆందోళ నకు ఆధారంగా చేపట్టినారు. ఒక పరిమి తిలో దానిని సాగిస్తే ఇతర పార్టీలు కూడా కాదనవు.

కర్ణాటకానికి (మైసూర్) రాష్ట్రీయ స్వపరిపాలన కావలెనని అక్కడి సోష లిస్టుపార్టీ ఎన్నికల వత్రంలో ప్రస్తావించ బడినది. ఆంధ్ర, కేరళ, మహారాష్ట్ర, గుజ రాత్ రాష్ట్రాలలో ఈ ఆందోళన క్రమేపీ రావచ్చును.

భాషా రాష్ట్రాలు వచ్చిన తర్వాత సహజంగా వచ్చే ఉద్యమమే ఇది. కాని దీనికి పట్టువిడుపులేవుగా, దేశాని కంతటికి స్థిరమైన రాజకీయపార్టీ విధానం వుండడం అవసరం. అది రాకుండా, ఎక్కడికక్కడ, ప్రాంతీయంగా స్వేచ్ఛావ్యవహారం ఎక్కువై పోతే, దేశం దెబ్బతింటుంది.

మొత్తం దేశానికి పారిశ్రామికంగా, ఆర్థికంగా, సైనికంగా పుష్టిని కలిగిస్తూ రాష్ట్రాలు స్వపరిపాలనను అనుభవిస్తే దిక్కులేదు. రాజకీయపార్టీలు గాలికి గుంపులు కాకుండా వుంటేనే అది సాధ్య మవుతుంది. దీనికి కొంత కాలం పడు తుంది. అంతవరకు ప్రాంతీయమైన కోర్కెలను బహిరంగపరచకుండా వుండ డమే మంచిది.

రక్షణ నిధి విరాళాలు (5వ పేజీకొనసాగింపు)

(యల్లాయపాలెం), రేబాల పార్థసారథి రెడ్డి (మానేగుంటపాడు), రేవళ్ళ రామిరెడ్డి (మోదేగుంట) నూకలపాటి వెంకారెడ్డి (దండిగుంట) తలా రూ 500: కొర్లపాలెం హరిజనవాడ 225, వేగూరు హరిజనవాడ 116 మోదేగుంట హరిజనవాడ 100.

భాగ్యవంతుల విరాళాలు చూస్తే సిగ్గు వధవేసి వస్తున్నది!

ఉచ్చి సమితి

పాపం సమితిరాజా మేనకూరు బా. య్యా నిర్విరామంగా పూరూరు ఇల్లిల్లు, అవురుకు వ్యతిరేకుల ఇళ్లకుకూడా పోయి యాచించినట్టున్నారు. తప్పించుకోలేక ఇచ్చినవాళ్ళు, ఇంట్లోవుండి లేదనిపించే వాళ్ళు, 'బూరేటో' అని హేళన చేయి చూపిన వాళ్లు, మీకింకేమీ పనిలేదా అని అడిగిన ఆఫీసర్లు, మాదేముందండి అని జారిపోయిన వాళ్ళు, చెప్పాడిది మప్పిగా మూడు పావులు ఇచ్చినవాళ్ళు – రకరకాల మనుషులు, రకరకాల అనుభవాలు వ్రాస్తే ఒక గ్రంథమే అవుతుందన్నారు చూచినవాళ్లు.

ఉద్యోగుల రోజుజీతం 8 వేలు పోను 22 వేలు వసూలు చేసేసరికి నరాలు తెగినట్లున్నాయి; జీవు గుట్ట కూలినట్లుంది! బెజవాడ రామచంద్రారెడ్డిగారు యుద్ధం జరుగుతున్నప్పుడు జస్టిస్ చిన్నపరెడ్డి గారిద్వారా వెయ్యిరూపాయలు పంపారట; ఇప్పుడు 'టోకన్'గా రూ250లు ఇచ్చారు. శ్రీ అక్కులలరామయ్యగారు తాను తొలుత యిచ్చింది అల్పమని భావించికాబోలు, మరిషిద్వారా మరోవంద పంపారట. అస్వస్థుడుగా వున్నాడని అడగలేక పోతుంటే, వచ్చినవారిని పూరికేయెట్లా పంపనని వడమటిపాలెంవాసి శ్రీ నెల్లూరు శంకరరెడ్డి ప్రేమతో యేదో యిచ్చి పంపారట. మినగల్లు సర్‌పంచ్ శ్రీ సామంతుల సుబ్బారెడ్డి, ఇందుపూరు మాజీ సర్‌పంచ్ శ్రీ గోపాలరెడ్డి, రేబాల సర్‌పంచ్ శ్రీ బి. ఆదిశంకరరెడ్డి ప్రభృతులు, బి. డి. ఓ. శ్రీ శ్రీనివాసరావు వగైరా సమితి సిబ్బంది చక్కగా కృషిచేశారు.

ఏ విరాళమూ రూ 116 లకు మించినట్లులేదు; అందువల్లే జాబితారాలేదు!

రాపూరు సమితి

రాపూరు సమితి ఇంతవరకు మొత్తం రూ 12000 వసూలు చేసిందట. పెద్ద మొత్తాలిచ్చిన దాతలు—

సమితిసిబ్బంది రూ 338, ఉపాధ్యాయ సంఘాలు 627 బొడ్డు రమణారెడ్డి (తెగచర్ల) 700, డిల్లకూరు శంకరరెడ్డి (వీరంపల్లి), నువ్వుల పాపానాయుడు (కందాలపల్లి), కె. బాలగంగాధరరావు (ఉయ్యాలపల్లి) తలా 500; బి. బలరామరెడ్డి (చీకవోలు 416; బత్తుల వెంకురెడ్డి (చికదవోలు చెర్లోపల్లి), వరదబండి పెంచలరెడ్డి (మర్లపూడి), అంకేటి రాగయ్య (తూర్పుకండ్ల), ఎం. రామకృష్ణయ్య(చీపినాపి), కొండూరు శంకరరాజా (వేములచేడు) తలా రూ 400లు; వేంపుల్లు పుల్లయ్య (మద్దిపల్లి) రూ 300; డి. వెంకయ్య (కలిచేడు), అమ్మినేని సుబ్బానాయుడు (అనంతమడుగు) చెరి రూ 250లు; ఇత్తూరు నరసారెడ్డి (పిపూరు), కొండూరు శ్రీరామరాజా (చెందురాజాపాలెం), కొండూరు రమణరాజా (లింగసముద్రం), పి. పుల్లారెడ్డి(దక్కిలి); ఎ. పుల్లారెడ్డి (ముదిగోరు), తలా రూ 200 లు; ఎన్. చంద్రశేఖరరెడ్డి (గోనుపల్లి), డి. రాఘవరెడ్డి (జోరేపల్లి), ముద్దలూరు సుబ్బరాజా (లింగన్నపాలెం), ముద్దులూరు సుబ్బరామరాజా (వేగపూడి రాజాపాలెం), బడుగు పావయ్య (చికదవోలు),బి. రమణారెడ్డి (రాబోలుపాడు), ఎం వెంకమనాయుడు(గొట్లపాలెం), బత్తిన మురహరరావు (సిలిచేడు), పి. సి. ఎస్. ప్రసాద్ (తలుపూరు), ఎస్. వెంకటరెడ్డి (గుడిచర్ల), తోపల్లి వెంకటకృష్ణారావు (తూమూరు), వంగిపోలు వెంకటసుబ్బారెడ్డి (కానందర్ల) తలా రూ 116; జి. శేషయ్య (రాపూరు). వరికూటి చినవెంకురెడ్డి (వేగపూడి), గర్డేపల్లి పెంచలరాజా (జోలేగుంట) పి. కవలమ్మ (ఎ ఎన్. ఎం. – దాచూరు) తలా రూ 100లు; వి. సుబ్బయ్య చౌదరి (పెనుబర్తి). షేక్ రంతుల్లా (పోలేగుంట), పేట చెంచయ్య (కొనగలూరు) పేట అచ్చయ్య (కొనగలూరు), వి. మస్తానారెడ్డి (వీరంపల్లి), తలా రూ 58లు; హెచ్. నరోత్తని (దాచూరు) రూ 84.

ఆత్మకూరు సమితి

ఆత్మకూరు సమితి పరవాలేదు – రిపబ్లిక్ దినోత్సవంనాటికిమొత్తం రూ 21,000 సేకరించ గలిగింది అందులోకొన్ని విరాళాలు: బి. పాపయ్యనాయుడు (కరటంపాడు) 516, వంద్లూరు వెంకట సుబ్బారెడ్డి (కొలగొట్ల)500, ఆర్. చెంచు ఓబులురెడ్డి (గార్లదిన్నెపాడు) 400, చెరుకూరు వెంకట కృష్ణమ్మనాయుడు 432, యన్. వెంకటరాజా (బి. ఎ. పి. ఆర్. ఓ. – ఆత్మకూరు) 116.

గూడూరు సమితి

గూడూరు సమితి రూ 23,000లు, గూడూరు తాసిల్దారు రూ 54,275లు వసూలు చేశారట. ముఖ్యమైన మొత్తాలు:

సి. వి. కృష్ణయ్య రూ 516, వై. పిచ్చిరెడ్డి (అన్నమేడు) 500, యువకమండలి (చిరదవాడ) 500, వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఎం. ఎల్. ఎ. 350, సి. సి. ఆర్. గోపాలరెడ్డి 200, సమితి సిబ్బంది- ఉపాధ్యాయులు 1180-25, ఓబిలి అప్పర్ ప్రయిమరీ స్కూలు విద్యార్థులు 140, చిన్నమాల ఎలిమెంటరీస్కూలు విద్యార్థులు 52.

పాఠశాలలు

హైస్కూళ్లు: రాపూరు 389-74, ముదివర్తిపాలెం 466-97, ముత్తుకూరు 580-68, మినగల్లు 555, జయంపు 244-33, నిడిగుంటపాలెం 519-62.

వాకాడు, విద్యానగర్ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు రూ 3698 లు.

కప్పరాళ్లతిప్ప రిక్లమేషన్ అప్పర్ ప్రయిమరీస్కూలు రూ 25, తెలుగు బాప్టిస్టు రూ 100 లు; చిరూరు ప్రాథమిక పాఠశాల 68-35; ఆత్మకూరు వుపాధ్యాయుల సమితిద్వారా ఒకరోజు జీతము 2500, డిప్టీ ఇన్‌స్పెక్టరు ద్వారా 2500, గూడూరు డిప్టీ ఇన్‌స్పెక్టరు ఎస్ ఎ. జలీల్ ద్వారా ఎ. ఎన్. పి. 500, ఎ ఎల్. సి.ఎం. 500; ఆర్. సి. పి. 38, ఆర్ సి ఎం 30, జి వ. హైస్కూలు (నాయుడుపేట) 50, ఎస్. ఎం. జి. (గూడూరు) 100, జి. వ. హైస్కూలు (చెన్నూరు) 176-35, ఎలిమెంటరీస్కూలు (చెన్నూరు) 30, మునిసిపల్ హైస్కూలు (గూడూరు) 25, ఎలిమెంటరీస్కూలు (గోగినేనిపురం) 60, ఎలిమెంటరీస్కూలు (నేటూరు) 60 లు;

సంస్థలు

ఎ. బి. ఎం. హాస్పిటల్ (నెల్లూరు) రు 1116 లు రక్షణనిధికిచ్చింది. సిబ్బంది ఒకరోజు జీతం; నర్సింగ్ విద్యార్థులు తలా ఒకరూపాయి ఇవ్వదమేకాకుండ, మూడు రోజులు టిఫిన్ మానుకొని ఆ మొత్తమూ ఇచ్చారట. సూపరింటెండెంట్ డాక్టరు ఎలిజబెత్ జాకబ్ రూ 223-70 లు ఇచ్చిందట. ఇవన్నీ కలసి రూ 1116 లు అయ్యాయి.

నెల్లూరుజిల్లా స్కౌట్లు గైడ్ల సంఘం రూ 1001 లు ఇచ్చింది. ఇవన్నీ నాయుడుపేట, గూడూరు, తలుపూరు, నెల్లూరు స్కూళ్ళనుండి వచ్చిన విరాళాలే. ఇందులో వి. వి. ఎస్. ఎన్. గరల్స్ హైస్కూలు (నెల్లూరు) వాళ్లది రూ 500 లు పెద్ద మొత్తం.

దూబుకూరు మీనాక్షి సుందరం మైకా మైన్స్ కార్మికులు, సిబ్బంది రూ 400 లు ఇచ్చారు.

వరకవిపూడి శారదా మహిళామండలి తరపున శ్రీమతి యానాది శారతమ్మ రూ 300-48 లు సమర్పించింది.

: బ్లిక్‌హెల్త్ అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసు సిబ్బంది రూ 201 లు.

వెంగళగిరిపాలెం – దక్కిలి సర్‌పంచ్ శ్రీ పి. పుల్లారెడ్డికి మొగమాటం ఎక్కువగా వున్నట్లుంది; పంచాయితీరాజ్, పొబ్లిక్ ఇంజనీరింగ్, రివిన్యూ అధికార్లకు మొత్తం వెయ్యిరూపాయలిచ్చారు. అగ్రహారం సి వే ఛె. డి. పి సుందరరామరెడ్డి 100, దక్కిలి వెంకటరామరెడ్డి. పోలి రమణారెడ్డి చెరు 80 లు ఇచ్చారు.

కోవూరు శ్రీ పచ్చిపాల ప్రకాశంరెడ్డి రూ 116 లు ఇచ్చారు.

ఇంక చోటులేదండీ!

— —

ఒంగోలుజిల్లా రక్షణ నిధి

రక్షణనిధివసూళ్ళలో నెల్లూరుజిల్లాతో పోల్చిచూస్తే ఒంగోలుజిల్లా బాగా వెనకబడిందనాలి; మందకొడిగా సాగుతుందనాలి. అమాటకొస్తే- యీవిషయంలో యేజిల్లాఐనా నెల్లూరుముందు బలాదూర్.

రిపబ్లిక్ దినానికి ఒంగోలు జిల్లాలో రక్షణనిధి వసూళ్ళు 5 లక్షలా 78 వేలు జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసునుండి అందిన వివరాలు ఈదిగువ యిస్తున్నాము.

తాసిల్దార్ల వసూళ్ళు

చీరాల తాసిల్దారు రు 54,645-28 లు వసూలుచేసి ప్రథమస్థానం కొట్టేశాడు అద్దంకి తాసిల్దారు రు 16 713లు; ఒంగోలు రు 4407; గిద్దలూరు రు 11,452-04; మార్కాపురం రు 18324-07; కందుకూరు రు 15021-50; కనిగిరి రు 16,038; పొదిలి రు 12,594; దర్శి రు 4054-34; మార్కాపురం ఆర్. డి ఓ రు 6432 లు వసూలుచేశారు.

ఇతర ఆఫీసర్లు

రెవిన్యూఅధికార్ల వసూళ్ళే మెరుగ్గా వున్నాయి. ఇతర ఆఫీసర్లు తమ టార్గెట్లలో పాతిక వంతుకూడా అందుకోలేక పోయారు. ఒంగోలు ఆర్ టి. ఓ. –టెక్ సెక్షన్ తన అదుపులో వుంటుందాని- రు 50,186 లు, వసూలు చేశాడు. ఇరిగేషన్ ఇ. ఇ-రు 1538; ఆర్ అండ్ బి ఇ. ఇ-రు 524-42; జి. వ ఇ. ఇ-రు 3868; సి. టి. ఓ-రు 25,800; జిల్లా పంచాయితీ ఆఫీసరు-రు 5 948; కలెక్టరు పి.ఏ(కోఆపరేషన్)-రు 13,183-57; డి. ఇ. ఓ-రు 22, 217; గిద్దలూరు డి. యఫ్. ఓ- రు 8761-40; జిల్లా వెటర్నరీ ఆఫీసరు-రు 1351-80; ఎక్సైజ్ సూపరింటెండెంట్ రు 13151;జిల్లా లేబరు ఆఫీసరు-రు 100; ఇండస్ట్రీస్ కామర్స్ అసిస్టెంట్ డైరెక్టరు – రు 5780; జి. వ. కార్యదర్శి-రు 2523; వ్యవసాయశాఖ డిప్టీ డైరెక్టరు-10537; ఎలక్ట్రిసిటీశాఖ డివిజనల్ ఇంజనీరు (ఆపరేషన్)-రు13097-54; డి. యస్. డబ్ల్యు. ఓ (జనరల్) – రు408; డి. యస్. డబ్ల్యు. ఓ.- రు 400.

సొంతవిరాళాలు

అధికార్లు జనంబిడపడి వసూలుచేయడమేగాక, తమ సొంత విరాళాలుగూడా అందజేశారు. గజిటెడ్ ఆఫీసర్లు రెండు రోజులజీతం, యన్జీవోలు ఒక్కరోజు జీతం రక్షణనిధికి సమర్పించారు. అవిధంగా 40 వేలు వసూలైంది.

మునిసిపాలిటీలు

మూడు మునిసిపాలిటీల వసూళ్లుకూడా ఆశాజనకంగాలేవు. చీరాల మునిసిపాలిటీ టార్గెట్ 5 లక్షలైతే, వసూలైంది 8 వేలు. ఒంగోలు టార్గెట్‌కూడా 5లక్షలు, వసూలు రు 6043. మార్కాపురం 25 వేలు వసూలు చేయాల్సివుంటే, రు 1200లు మాత్రం చేసికూర్చొంది.

సమితులు

సమితుల్లో ఒక్కదానికి లక్ష, లక్షన్నర, రెండులక్షలు కూడా టార్గెట్స్ పెట్టయిందారు. ఐతే వసూళ్ళు శూలాపూర్‌గా వున్నాయి అదంకెల మొత్తం సాధించిన సమితులు–పరుచూరు, వేటపాలెం ఉంటవాడు. చీరాల పరుచూరు రు 28661-27 వసూలచేసి ప్రథమవద్యంది ఉంటవాడు 16 వేలు, వేటపాలెం 15 వేలు వసూలు చేశాయి. అన్నిటిలోకి తక్కువ కలెక్షన్ చేసిన ఘనత రు 500లు వసూలు చేసిన యెర్రగొండపాలెం కిచ్చింది. మార్కాపురం-రు. 3225-98; తాళ్ళూరు-3 వే; తర్లుపాడు రు. 4,300 లు; వెలిగండ్ల- రు. 3507 లు; ఒంగోలు- రు. 8941-87 లు; గిద్దలూరు- రు. 4758; మద్దిపాడు- రు 8629-90; బేస్తవారపేట- రు. 1977; పొదిలి- రు. 4500; కొర్నిపాడు- రు. 3549; కనిగిరి- రు 3 వేలు; సంతనూతలపాడు – 4294; కొండపి- రు 3051.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో పెరేడ్ గ్రౌండ్సులో రు 3200 లు వసూలైంది.

———

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

Scs. No. 98 of 71

చిన్ని సుబ్బయ్యశెట్టి, పెసల సుబ్బరాయుడు శెట్టి అండ్ కంపెని —వాదులు.

చీతిరాల రామతులసీరావు —ప్రతివాది.

ఈ నెంబరు ప్రతివాదిమీద వాదులు చేసియుండు దావాలో నోటీసు నిమిత్తం 18-2-72 తేదికి వాయిదావేసియున్నది ఇందువిషయమై ప్రతివాదికిగల అక్షేపణలు వాయిదారోజు 10 గంటలకు కోర్టుకో తెలుపుకోవలెను.

— చుండి విశ్వనాథం,
వాదుల వకీలు.

అనంతపురం డి॥ము॥ కోర్టులో

O. S. 215 of 70 E. P. 121 of 71

యం. గోపాల్ —వాది.

యస్. దస్తగిరి —ప్రతివాది.

— వాదిపరం పబ్లికేషన్ —

పై నెంబరులో ప్రతివాది బాకీయుండిన డిక్రీబాపతు మొత్తమునకు డిక్రీఅమలుజరిపి కోర్టుద్వారా షెడ్యూలుదాఖలా ప్రతివాది చరాస్తులు జప్తుచేయించి యాలమునకు తేబడినది. వేలంవాయిదా 18-2-72 తేదికి వేశినారు. ఆ తేది సవాలుదార్లువున్న కోర్టులో హాజరయి యాలము చేయవచ్చును. అఖైరు సవాలుదారు యాలము కాబడిన మొత్తం డిపాజిటు చేయవలెను.

షెడ్యూలు: అనంతపురం గ్రామంలో పాతవూరివద్ద నీలం టాకీసుదగ్గరయుండే సోడా అంగడిలోగల ప్రతివాదియొక్క చరాస్తులు:

1. వివరం: పాత పోల్డింగు ఛేర్సు గ్రాడేజిరి 12. డి. హా. వాల్యుయేషన్: రూ. 130, అమీనా వాల్యుయేషన్ రూ. 120 కోర్టువారి వాల్యుయేషన్ రూ 120 లు.

2. పాతగ్రాడేజు టేబిల్సు:2, డి. హా. వాల్యుయేషన్: రూ. 40, అమీనా వాల్యుయేషన్: రూ. 20,కోర్టువారి వాల్యుయేషన్ రూ. 20 లు.

3. టీ ఖవుడ్లు క్యాష్ టేబిలు: 1, డి. హా. వాల్యుయేషన్ రూ. 20, అమీనా వాల్యుయేషన్: రూ. 20, కోర్టువారి రూ. 20 లు.

4. గ్యాస్ సిలెండరు: 1, డి. హా. వాల్యుయేషన్: రూ. 120, అమీనా వాల్యుయేషన్ రూ. 100, కోర్టువారి వాల్యుయేషన్ రూ. 100.

5. కంట్రివుడ్ పెద్ద టేబుల్సు: 2 డి. హా. వాల్యుయేషన్ రూ. 80, అమీనా వాల్యుయేషన్ రూ. 40, కోర్టువారి వాల్యుయేషన్ రూ. 40 లు.

—యం. రామనరసింహులు.
వాది అడ్వకేటు.

VAN FOR SALE


డెక్లిన్ స్టేషన్‌వ్యాగన్ 1960 మోడల్ మంచి రన్నింగ్ కండిషనలో వున్నది.

Contact:

ఆంధ్రా ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్

303. ట్రంకురోడ్డు – నెల్లూరు.

టెలిఫోన్ : 534



క్రిష్ణ అభ్రక కల్పం

చక్కెరవ్యాధి అను మధుమేహం (DIABETES)

కాలమహిమవల్ల చాలామంది మధుమేహవ్యాధివల్ల బాధపడుచున్నారు. అట్టివారికి దీర్ఘకిమించిన ఔషధంలేదు. క్రిష్ణ అభ్రక కల్పం అని మూత్రకోశ జబ్బును గ్యారంటీగా నయంగావించును. తిరుగ జబ్బు రాజాలదు. నా 40 సంవత్సరముల అనుభవంవల్ల అనేకమందికివాడి నేటివరకు వారలు కిపురస్తులు వాడుదు నెమ్మదిగయుంటున్నారు. పదిరోజులమందు వెల రూ 35–00 లు.

కవిరాజ్

డా॥ సి. ఆర్. రాజమన్నార్,

హనుమాన్ మెడికల్‌హాలు,
(పోలీసుస్టేషన్ సమీపము),
నవాబుపేట - నెల్లూరు-2

శ్రీకాళహస్తి డి. ము. కోర్టులో

E. P. No. 169 of 1971

Kavali O. S. No. 43 of 1971

మునగా నాగయ్య —వాది (డి. హా.)

పున్నం యశోదమ్మ —ప్రతివాది.

పైనెంబరు ఇ. పి. లో ప్రతివాది ఆస్తులను వేలము వేయుటకుగాను 21-2-72 తేదికి యున్నది. సదరు తేదిన పైకోర్టువారి యెదుట వేలముకో కావలసినవారు వేలం పాడుకోవచ్చును.

షెడ్యూలు: చిత్తూరుజిల్లా శ్రీ కాళహస్తి తాలూకా, కొత్తూరుగ్రామంలో ప్రతివాదికి సంబంధించిన ఆస్తివివరం: పట్టా నెం. 108 స. నెం. 27/1 రు పి. నెం. 27/4 రు నంజ యు 1–17 ట్లు 0–508 హె. హద్దులు [తూ] కె.సుబ్రమణ్యంనాయుడు,మహేశ్వరనాయుడు [ద] కె.వెంకటసుబ్బానాయుడు కె పట్టాభిరామానాయుడు [ప] నాయుడుపేట రోడ్డు [ఉ] నాయుడుపేటరోడ్డు, కె. వెంకటసుబ్రమణ్యంనాయుడు నెం. కోర్టువారి మతింపు రూ. 5000 లు.

—పాగాల భద్రారెడ్డి,
వాది న్యాయవాది.

In the Court of the District Judge, CHITTOR

O. P. No. 84 of 1971

Nafees Begum —Petitioner.

Syed Kalimullah—Respondant

To whom so ever it concerns:

Please take notice that the above petition filed by the petitioner in the matter of minors Kaleel and safi, for the appointment of Guardian is posted to 8—2—72 for general notice. Any one having interested in the matter may appear in Court on that date.

—M. S. VASUDEVAN,
Advocate, Chittoor.

పిల్లల ఆస్పత్రి పెద్దది కావాలి

(5వపేజీ కొరవ)

వుంటే ఏమిఁవచ్చేది? అంత పెద్ద భవనంలో ఆ ఒక్క మూల విశాలంగా వుంటే అయ నొక్కడికి సుఖంగా వుండేది, హాయిగా వుండేది, విలాసంగా వుండేది, భోగలాలసంగా వుండేది. దాని ప్రయోజనం అంతే. ఇప్పుడు-ఎంతమంది పిల్లలకు ప్రాణభిక్ష జరుగుతున్నది; ఎందరికి బాధానివారణ జరుగుతున్నది; అందోళితా మనస్కులై విచార వదనాలతో ఆస్పత్రిలో ప్రవేశించే ఎంతమంది ఆనంద వికసిత హృదయాలతో, సంతృప్తి సంతోషాలతో ఆస్పత్రి నుండి నిష్క్రమిస్తున్నది చూసినప్పుడు నాబోటివాడి ఆనందానికే మేరలేదు; ఇక ఆ దాత ఎంత సంబరపడి పోతుండాలో! ఆర్. ఎల్. రెడ్డిగారూ! మీ జన్మ ధన్యత చెందడానికి ఈ ఒక్కదానం చాలయ్యా!

పెద్దవాళ్ళకు చికిత్స చేయడానికి, పిల్లలకు చేయడానికి ఎంతో తేడావుంది. పెద్దవాళ్ళు ఎక్కడ బాధ అయింది, ఏమి బాధ అయింది చెప్పగలుగుతారు. వ్యాధినిగూర్చి వివరించ గలుగుతారు. కాని పిల్లలు అట్లా కాదు. ఏడ్వడము, మూల్గడము, గిజగిజ తన్నుకోవడం తప్ప ఏమీ చెప్పలేదు. డాక్టరే వారి జబ్బు ఏమిటో తెలిసికోవాలి, వారి బాధ ఏమిటో గ్రహించ గలగాలి. పెద్దవాళ్ళను మందలిస్తే మాట వింటారు; పిల్లలను లాలించి బుజ్జగించి మాట వినేట్లు చేసుకోవాలి. పిల్లల డాక్టరికి కష్టమైనపనే. ఓర్పుకావాలి, నేర్పుకావాలి, నిశితమైన గ్రాహకశక్తి కావాలి. నెల్లూరు పిల్లల ఆస్పత్రి డాక్టరు శ్రీనివాసులురెడ్డి పెదవి కదిలించకుండానే మాట్లాడుతున్నారు; కాలు కదపకుండానే నడుస్తున్నారు; మౌనంగా, ఏకాగ్రతతో రోగికి అటెండ్ అవుతున్నారు. పిల్లల డాక్టర్లకు ఇది ప్రత్యేక శిక్షణ కాబోలు ననిపించింది; లేక విశిష్టమైన ఈ స్వభావాలున్న వ్యక్తి పిల్లల డాక్టరవుతాడేమో ననిపించింది. ఏమంటే శ్రీనివాసులురెడ్డిగారికి ముందుండిన సుధాకరరెడ్డిగారినీ చూచాను. అయినా ఇంతే. వందలమంది పిల్లల్ని చూస్తుండినా విసుగుండేదికాదు; మొదటి బిడ్డను చూచేప్పుడు ఎట్లా వుండేవాడో, మూడవవంద బిడ్డను చూచేప్పుడూ అట్లనే వుండేవాడు.

సుధాకరరెడ్డి పీడియాట్రిక్ ఔట్ పేషెంట్ విభాగంతోనే సరిపోయింది. ఆ స్పత్రిలో ఇన్ పేషెంటువసతిగలగడం, శ్రీనివాసులు రెడ్డిగారి రావడం ఒకేసారి జరిగాయి. రోజూ 250మంది పిల్లలైనా ఔట్ పేషెంటు విభాగంలో చూడాలి; ఆస్పత్రిలోని 33మంది రోగులను చూడాలి. ఇందులోయమర్జెన్సీలు యెన్నోవుంటాయి. శ్రీనివాసులురెడ్డి ఎం.డి. పీడియాట్రిక్స్ ఫస్ట్ క్లాస్‌లో పాసవడమే కాదు, బంగారుపతకాన్నిపొందడమేకాదు, సమర్థుడైన శ్రద్ధగలిగిన డాక్టరని అనోట అనోటవానేసరికి, రద్దీ యెక్కువైనట్లుంది. ప్రభుత్వాసుపత్రి అంటేపేదవాళ్లు పొయ్యేదనుకుంటాం; కాని ఆర్. యల్. రెడ్డిగారి ఈ ఆసుపత్రికి మాత్రం భాగ్యవంతులు కూడా యెక్కువగా వస్తున్నట్లుంది. భాగ్యవంతులు వస్తున్నారంటే మందులు తేరగ వస్తాయని, చికిత్స వుచితంగాజరుగుతుందనే వుద్దేశ్యంతోకాదు. డాక్టరు మంచివాడు కాబట్టి వస్తున్నట్లున్నారు.

రోగుల సంఖ్య ఎక్కువ వున్నందువల్లనే కాదు; పిల్లల ఆస్పత్రి పెద్దది కావలసిన అవసరం వుండేది. ఇంకో ముఖ్యమైన, ప్రధానమైన కారణంకూడావుంది. ఫ్యామిలీ ప్లానింగ్ ద్వారము, కార్యక్రమము ముమ్మరంగా జరుగుతున్నది. ఇద్దరుబిడ్డలు చాలనే బోర్డులు, ఎర్రత్రికోణాలు అడుగడుక్కు ప్రత్యక్షమవుతున్నాయి. ట్యూబెక్టమీ ఆస్పత్రులు, వాసెక్టమీ కార్యక్రమాలు విరివిగావున్నాయి. రేడియో త్రిప్పితే ఇదే మోత. ప్రణాళికా కార్యక్రమాల్లో కుటుంబ నియంత్రణానికున్న ప్రాధాన్యత ఇంకో కార్యక్రమాని కున్నట్లులేదు. ఇది అవసరమే. కాని ఇద్దరు బిడ్డలతో సరిపెట్టుకోమనే ప్రభుత్వంమీద ఆ ఇద్దరు బిడ్డల ఆరోగ్యానికి తగినంత రక్షణ, భద్రత కల్పించాల్సిన నైతిక బాధ్యతవుంది. ఇద్దరు పిల్లలతో పరిమితి పరచుకునే తల్లిదండ్రులకు ఆ పిల్లలంటే పంచప్రాణాలుగా వుంటుంది. జలుబు చేసినా బెదిరిపోతారు. మొన్నిమధ్య ఈ పిల్లల ఆస్పత్రిలోనే ఒక హృదయవిదారక వృత్తాంతం వినవచ్చింది. ఒక ప్రభుత్వోద్యోగి; అతనికి ఇద్దరే పిల్లలు. ఇద్దరికి డిసెంట్రీ వచ్చింది. మగపిల్లవాడు చనిపోయాడు; ఆడపిల్ల వచ్చే ప్రాణం పోయే ప్రాణంగా వున్నది. ఆ స్థితిలో ఆ తల్లిదండ్రుల మానసికాందోళనను మనం వూహించుకోవచ్చు. అయితే ఆ రెండో బిడ్డ శ్రీనివాసులురెడ్డి చేతిలో నయమై ఆరోగ్యంగా ఇంటికి పోయినట్లు తర్వాత విచారించగా తెలిసింది. అందువల్లనే ఫ్యామిలీ ప్లానింగుకోబాటు, పిల్లల చికిత్సకుకూడా ఎక్కువ అవకాశాలు కల్పించాలని చెప్పవలసివస్తున్నది.

నెల్లూరులో వలె పిల్లలకు ప్రత్యేకంగా రాష్ట్రంలో మరెక్కడా ఆస్పత్రిలేదు. అంతవరకు నెల్లూరు అదృష్టమే. ఈ ఆస్పత్రిలో అన్ని వసతులూ వున్నాయి. ఆస్పత్రికి పోయేరోడ్డు తప్ప, ఆస్పత్రి ప్రశాంతంగా వుంటుంది. ఒక ఆశ్రమం వున్నట్లుంటుంది. లేబొరేటరీ వుంది, ఎక్స్‌రే వుంది; ఇ. సి. జి., ఆపరేషన్ థియేటర్, ఆక్సిజన్ టెంట్, వేపొరైజర్, సక్షన్ అపరేటస్, ఫ్రిజిడేర్ అన్ని రకాలు, అన్ని హంగులూ వున్నాయి. సూపరింటెండెంటు డాక్టరు రాధాకృష్ణ మందులకు చాలినంతగా నిధులువమకూరుస్తున్నట్లున్నారు. సంవత్సరానికి 44వేల రూపాయలు బడ్జెట్ అయితే, అదనంగా మరో పదివేలుకూడా ఇచ్చారట. మందులుంటే డాక్టరు లేకుండా, డాక్టరుంటే మందులు లేకుండా, రెండూ వుంటే ఆ డాక్టరు రోగులను చూచేవాడు కాకుండా వుండడం జరుగుతుంటుంది. ఈ పిల్లల ఆస్పత్రి మాత్రం పరిపూర్ణమైనదని చెప్పవచ్చు.

అయితే ఆస్పత్రి పెద్దదికావాలి అని చెప్పక తప్పదు. ఇంత పెద్ద ఆస్పత్రివుంటే, ఒకే ఒక స్పెషల్ రూమువుంది. ఇంకో ఇరవైయొక్కటి స్పెషల్ రూములు కట్టడానికైనా వసతివుంది. ప్రభుత్వం పూనుకుంటే, రూములను కట్టించే దాతలు నెల్లూరులో కరువుకాదు. అమెరికన్ ఆసుపత్రి వంటి చోట్ల రోజుకు 6 మొదలు 15 రూపాయలవరకు బాడుగ యిచ్చి వుంటున్నారు. ఇక్కడా అటువంటి వసతి కల్పిస్తే, యెంతోమంది కలిగినవారు కూడా వుండే వీలుఏర్పడుతుంది; ఆ రూములు ప్రభుత్వానికి లాభదాయకంగాకూడా వుంటాయి. ఈ ప్రయత్నం ఎవరు చెయ్యాల్నో, ఎట్లా చెయ్యాల్నోమరి! ఇన్ పేషంట్ పడకలు ప్రస్తుతం33వున్నాయి. వీటి సంఖ్యా పెరగాలి.

పిల్లల ఆస్పత్రి ప్రత్యేకమైన ఆస్పత్రిగా వుండడం, దానికి ఒక సూపరింటెండెంట్ వుండడం అవసరమనిపిస్తుంది. డాక్టర్ల సంఖ్యా పెరగాలి, నర్సుల సంఖ్యా పెరగాలి. పిల్లల ఆస్పత్రిలో ఒక లోపమున్నది- మధ్యాహ్నం 1-30 తర్వాత రోగులు చేర్చుకోబడరు; పెద్దాసుపత్రికి పోవాలి అని. పిల్లల ఆస్పత్రికి పెద్దాసుపత్రికి మధ్య దూరం నాలుగుమైళ్ళు ప్రమాదకరస్థితిలో తప్ప రోగిని ఆస్పత్రికి తీసుకపోయే అలవాటు మన ప్రజలకు లేదు. అటువంటప్పుడు పిల్లల ఆస్పత్రికి తీసుకొచ్చిన బిడ్డను పెద్దాసుపత్రికి తీసుకపోమనడమంటే ఎట్లా వుంటుంది? అందువల్ల అక్కడనే ఇరవైనాలుగు గంటలూ చేర్చుకునే వసతి వుండాలి; రాత్రిపూటకూడా డాక్టరు డ్యూటీలో వుండేట్లుండాలి. ఇప్పుడుండేవాళ్ళకు అది సాధ్యంకాదు. డాక్టర్లూ మనవులేకదా! ఇదీ కాక, ఔట్ పేషెంటు బిడ్డలకు కూడా తగినంతగా మందులు సరఫరాకావాలి.

ఒక్కో ఆస్పత్రికి అనధికార ప్రముఖులతో ఒక్కో కమిటీ ఏర్పడి, ఆ ఆస్పత్రి నిర్వహణాభివృద్ధుల విషయంలో శ్రద్ధ వహించ గలిగితే ఎంతో వుపయోగముంటుంది.

—మా. వి.



వివాహమునకు—ముందు—వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీవ్యాధి ఏరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్‌బ్యాంకు ఎదుట,
(మదీనా వాచ్‌కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

ఫోను: కొడవలూరు 52.

రైతు సోదరులకు శుభవార్త!

నార్తు రాజుపాళెంలో
తే 4-2-72 ది

శ్రీనివాస ఫర్టిలైజర్స్

బస్‌స్టాండు, నార్తు రాజుపాళెం, (కోవూరు తాలూకా).

అన్నిరకములైన రసాయనిక ఎరువుల వ్యాపారం
ప్రారంభించినట్లు తెలుపుటకు సంతసించుచున్నాము.

రైతుసోదరులు మాకు ప్రోత్సాహమిచ్చి మా సేవలను పొందగలరని ఆశించుచున్నాము.

పార్టనర్స్: పాలిచర్ల జనార్దనరెడ్డి, పాలిచర్ల చంద్రశేఖర రెడ్డి, ములుమూడి ఆదిశేషారెడ్డి.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)